RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 11 మార్చ్ 2026 బుధవారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:237

# ఇసామియా బజార్‌లో ఆధునిక అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దనసరి అనసూయ (సీతక్క)







వార్తా 2 లో

## వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు అధికారులతో మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష

త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం

అండర్ గ్రౌండ్ పనులకు శంకుస్థాపన

యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు

వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు

వార్తా 4 లో



## శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో రాష్ట్ర నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కు స్వాగతం పలికినసిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ మార్చ్ 10శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్న తెలంగాణా నూతన గవర్నర్ గా నియమితులైన శివ ప్రతాప్ శుక్లా కు .. స్వాగతం పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు.

## 13వ ఆసియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ బ్రోచర్‌ను విడుదల చేసిన తుమ్మల నాగేశ్వరరావు దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**
హైదరాబాద్‌లో జరగనున్న 13వ ఆసియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ (ATEXCON--2026) కు సంబంధించిన »»Re-imagining the Future of Global Textiles బ్రోచర్‌ను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు మరియు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంయుక్తంగా విడుదల చేశారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, తెలంగాణను దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో టెక్స్‌టైల్ రంగంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగే ATEXCON--2026 ద్వారా దేశీయ-అంతర్జాతీయ టెక్స్‌టైల్ పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, నిపుణులు ఒకే వేదికపైకి రావడం ద్వారా తెలంగాణలో టెక్స్‌టైల్ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ అంతర్జాతీయ సమావేశాన్ని తెలంగాణ ప్రభుత్వం Confederation of Indian Textile Industry (CITI) భాగస్వామ్యంతో 2026 ఏప్రిల్ 2 మరియు 3 తేదీల్లో హైదరాబాద్‌లోని Hyderabad International Convention Centre లో నిర్వహించనుంది.

సమావేశంలో టెక్స్‌టైల్ రంగంలో సస్టైనబిలిటీ, సాంకేతికత, సరఫరా వ్యవస్థల అభివృద్ధి, గ్లోబల్ మార్కెట్ల అవకాశాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదనంగా, ఏప్రిల్ 4న వరంగల్‌లోని PM MITRA Park కు పరిశ్రమల సందర్శన కూడా నిర్వహించనున్నారు.

ఈ సమావేశం ద్వారా తెలంగాణను టెక్స్‌టైల్, అపారెల్ మరియు ఫుట్‌వేర్ తయారీకి అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలియజేశారు.



ప్రజాబలం

11 మార్చ్ 2026 బుధవారం

# పదేళ్లలో 61 యుద్ధాలు... ముగింపు ఎప్పుడు

భారత ప్రధాని నరేంద్రమోదీ నాలుగేళ్ల క్రితం రష్యా?ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం కాగానే ఒక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల ప్రతినిధులతో మాట్లాడి ఇది యుద్ధాల యుగం కాదని తెలిపారు. మోదీ ఈ మాట అన్నప్పటికీ ఆయన అంచనా తప్పింది. 2016 నుంచి 2026 మార్చి వరకు చూసినట్లయితే ప్రపంచ వ్యాప్తంగా అనేక యుద్ధాలు జరిగాయి. అంతర్జాతీయంగా యుద్ధాలను అధ్యయనం చేసే సంస్థ 78 దేశాలు పదేళ్లలో యుద్ధాలు చేశాయి. ఈ 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయి. ఇందులో ప్రభుత్వాలు ఉన్నాయి. ఉగ్రవాద సంస్థలు ఉన్నాయి. స్వతంత్రం కోసం పోరాడే సంస్థల ఉన్నాయి.2016?2026లో 61 యుద్ధాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వాలు, ఉగ్రవాద గుండాలు, విముక్తి సంస్థలు పాల్గొన్నాయి. యూరప్‌లో రష్యా?ఉక్రెయిన్ యుద్ధం మ్యాపులు మార్చింది. యూరప్‌లో ఉద్రిక్తత కొనసాగుతోంది. మాజీ రష్యా ప్రాంతం అజర్‌బైజాన్, ఉక్రెయిన్‌లో, గల్ఫ్‌లో 1948 నుంచి అనేక దేశాలు యుద్ధాల్లో ఉన్నాయి. ఆఫ్రికాలో, ఆసియాలో యుద్ధాలు జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల యుద్ధాలు, అంతర్గత తిరుగుబాట్లు జరిగాయి. ఉక్రెయిన్ యుద్ధం 2022, ఫిబ్రవరిలో మొదలైంది. 1948లో ముగిసిన రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన అతిపెద్ద యుద్ధం ఇదే. మ్యాపును మార్చే యుద్ధంగా చెప్పవచ్చు. 1990?91లో సోవియన్ యూనియన్ పతనం అయిన తర్వాత యూరప్ జాగ్రఫీ మారింది. ఇప్పుడు రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఆర్థిక నష్టం, జన నష్టం, సంపద నష్టం విపరీతంగా జరిగింది. ఏళ్ల తరబడి యుద్ధం కొనసాగడమే ఇందుకు కారణం.ఇజ్రాయెల్ 2023 అక్టోబర్‌లో హమాస్‌కు చెందిన ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై దాడిచేసి అనేక మందిని ఊచకోత కోశారు. దీంతో ఇజ్రాయెల్ గాజాపై దాడిచేసింది. ఇది రెండేళ్లు కొనసాగింది. ఆ తర్వాత లెబనాన్, హెజ్‌బొల్లాపై దాడి చేసింది. ఉగ్రవాద నాయకులను హతమార్చింది. ఇరాన్‌పైన కూడా 2025లో 12 రోజులు దాడి చేసింది. ఇదంతా గల్ఫ్‌లో ఉద్రిక్తలను తెలియజేస్తుంది. ఇక హూతీ రెబల్స్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా, అనుకూలంగా యూఏఈ కొట్టుకుంటున్నాయి. 2016 నుండి 2026 మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా 78 దేశాలు 61 యుద్ధాల్లో పాల్గొన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.: రష్యా–ఉక్రెయిన్, ఇజ్రాయెల్–హమాస్ సంఘర్షణలు ప్రపంచ శాంతికి ముప్పుగా పరిణమించాయి.రష్యా–ఉక్రెయిన్ యుద్ధం నాటో దేశాలకు విస్తరించి, అణ్వస్త్ర దాడులకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భారత్ చైనా (డోక్లాం, గల్వాన్) వంటి సరిహద్దు ఉద్రిక్తతలను ఎదుర్కొంటోంది. సాంప్రదాయ ఆయుధాలతో పాటు, సైబర్ దాడులు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు (ఖతీనీజూజీణజీనిటజీ) కూడా ఈ యుగంలో భాగమయ్యాయిఇక సిరియా అంతర్యుద్ధం మొదట్లో తర్వాత టర్కీ సహకారంతో యుద్ధం చేస్తోంది. అమెరికా టర్కీ అనుకూల సున్నీ ప్రభుత్వం ఏర్పడేలా చేసింది. ఇజ్రాయెల్ దక్షిణ సిరియాపై దాడి చేసింది.ఇక భారత్‌లో 2017లో డోక్లాం, 2020లో గల్వాన్ సంఘటన జరిగాయి. ఇవి పెద్ద యుద్ధాలు కాకపోయినా ఏళ్లపాటు సైన్యం మోహరించాల్సి వచ్చింది. 2025లో ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగింది. పాకిస్తాన్ శరణు వేడుకోవడంతో భారత్ ఆపరేషన్ సిందూర్‌ను హోల్డ్‌లో పెట్టింది. 2025లో ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌కు యుద్ధం జరిగింది. ఈ ఏడాది కూడా యుద్ధం కొనసాగుతోంది.ఆఫ్రికాలోనూ సూడాన్, సౌత్ సూడాన్, సోమాలియా, ఇథియోపియా, కాంగోలోనూ యుద్ధాలు జరుగుతున్నాయి. నార్త్ కొరియా, సౌత్ కొరియా, కంబోడియా, థాయ్‌లాండ్ మధ్య యుద్ధాలు సాధారణం అయ్యాయి. అజర్‌బైజాన్, ఆర్మేనియా మధ్య యుద్ధం జరిగింది. యుద్ధ రంగంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడే సైనికులు తీవ్రమైన శారీరిక, మానసిక అనుభవాలను ఎదుర్కొంటారు. మరణించిన వారి జీవితం అంతటితో సమసిపోయినా వారి కుటుంబాలకు అది చిరకాల బాధాకారణమౌతుంది. గాయపడినవారు మానసికంగాను, శారీరికంగాను, ఒకోమారు జీవితాంతం, అనేక వైకల్యాలతో బ్రతుకు గడపవలసి వస్తుందిజన నష్టంతో పాటు ఆస్తి నష్టం, ఆర్థిక వ్యవస్థ గందరగోళం, మానసిక వత్తిడులు సామాన్య జనానీకంపై ప్రగాఢమైన ప్రభావం కలిగి ఉంటాయి. నేరము, శిక్ష, ద్వేషం, జాతి వైరం, తెగింపు వంటి భావాలు సమాజాన్ని చాలాకాలం అంటిపెట్టుకొని ఉంటాయి.సమాజం ఆర్థిక వ్యవస్థ దారుణంగా దెబ్బతినే అవకాశం ఉంది. కోలుకోవడానికి సంవత్సరాలు లేదా దశాబ్దాలు పట్టవచ్చును. దేశ వనరులు చాలావరకు ప్రగతి నుండి సైనిక అవసరాలకు కేటాయింపబడవచ్చును.దేశంలో నెలకొన్న సంక్షోభం వల్ల, జనంలో రేకెత్తిన తీవ్ర భావాల వల్ల ప్రజలను రెచ్చ కొట్టే నాయకులు అధికారాన్ని హస్తగతం చేసుకొనే అవకాశం ఎక్కువవుతుంది.అణ్వాయుధాలు, రసాయనిక ఆయుధాలు, మందు పాతరలు వంటి వాటి వినియోగాల వల్ల ఆరోగ్యం, జీవనం అస్తవ్యస్తం కావచ్చును.2022లో యుద్ధం జరిగినప్పుడు అజర్‌బైజాన్ ఆధిపత్యం కనబర్చింది.

# తలసేమియా నివారణకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యక్రమం

## మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్ మరియు అనీమియా అవగాహన -- నివారణ కార్యక్రమం ప్రారంభం



**మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 10:**మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాను తలసేమియా వంటి రక్త సంబంధిత వ్యాధుల నుంచి రక్షించాలనే లక్ష్యంతో తలసేమియా, సికిల్ సెల్ మరియు అనీమియా అవగాహన మరియు నివారణ కార్యక్రమం ఈ రోజు టీవీవీపీ / ఏరియా ఆసుపత్రి, మల్కాజ్‌గిరిలో ప్రారంభించబడింది.

ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖతో కలిసి బ్లడ్ వారియర్స్ ఫౌండేషన్ అమలు చేస్తోంది.

ఈ కార్యక్రమానికి ఫైజాన్ అహ్మద్, (ACLB) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే శ్రీమతి రాధికా గుప్తా, (జోనల్ కమిషనర్ -- ఉప్పల్), డాక్టర్ వసంత కుమారి (డిప్యూటీ ఐవీూ), డా:సునీత గారు (DCHS -- TVVP), డాక్టర్ గాయత్రి (సీనియర్ హీమాటోపాథాలజిస్ట్), డాక్టర్ రాధేశ్యామ్ తపాడియా, హనూష్ సూరపనేని (CSR ™V²&Ž -- HBL ఇంజినీరింగ్), ఇంచార్జ్ GGH- డాక్టర్ ఖాదిర్, మరియు బ్లడ్ వారియర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సందీప్ మరియు కృష్ణ వంశీ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిపాలన, బ్లడ్ వారియర్స్ ఫౌండేషన్ మరియు తపాడియా డయాగ్నస్టిక్స్ భాగస్వామ్యంతో ప్రారంభించగా, హెచ్‌బీఎల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ సంస్థ CSR సహకారం అందించింది. ఈ కార్యక్రమం ద్వారా అవగాహన, ముందస్తు స్క్రీనింగ్‌కు ప్రోత్సాహం, నివారణ కొరకు ఎచ్పీఎల్సీ పరీక్షను , అలాగే తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులు మరియు రక్తహీనతపై దీర్ఘకాలిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. బ్లడ్ వారియర్స్ సంస్థ విస్తృత సేవలలో హెచ్‌పీఎల్‌సీ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు, అలాగే గుర్తించిన రోగులకు దీర్ఘకాలిక మద్దతు అందించే బ్లడ్ బ్రిడ్జ్ నమూనా ఉన్నాయి.

ఈ సందర్భంగా మాట్లాడిన ఫైజాన్ అహ్మద్ గారు, తలసేమియా వంటి వ్యాధులను ముందుగానే అవగాహన మరియు పరీక్షల ద్వారా నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పెళ్లికి ముందు యువత ఞూజ పరీక్ష చేయించుకోవడం ద్వారా ఈ సమస్యను ముందుగానే గుర్తించి నివారించవచ్చని అన్నారు. అందరితో పాటు తాను కూడా పరీక్ష చేసుకుని అందరికీ ఆదర్శంగా ఉంటానన్నారు.

రాధికా గుప్తా గారు, IAS, మాట్లాడుతూ తలసేమియా మేజర్‌తో పుట్టిన పిల్లలకు జీవితాంతం చికిత్స అవసరమవుతుందని తెలిపారు. అలాంటి పిల్లలకు సాధారణంగా ప్రతి 15--20 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి ఉంటుంది. ఒక రోగి జీవితకాల చికిత్స ఖర్చు సుమారు ?1.5 కోట్ల వరకు చేరవచ్చని, అంతేకాక కుటుంబాలకు మానసిక మరియు ఆర్థిక భారం కూడా పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు.

వైద్య నిపుణుల ప్రకారం భారతదేశంలో సుమారు 3--4% మంది తలసేమియా క్యారియర్లు ఉన్నారు. ఇద్దరు క్యారియర్లు పెళ్లి చేసుకుంటే 25% అవకాశం పిల్లలు థలసేమియా మేజర్‌తో పుట్టే ప్రమాదం ఉంది. అయితే పెళ్లికి ముందు ఒక చిన్న HPLC రక్త పరీక్ష చేయించుకోవడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తెలుసుకోవచ్చు.

ఈ కార్యక్రమం ద్వారా మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎఎఞూ ఆసుపత్రులు, ౕానజం, కళాశాలలు మరియు సమాజంలో అవగాహన కార్యక్రమాలు మరియు స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించబడతాయి. ముఖ్యంగా 18 నుండి 40 సంవత్సరాల మధ్య యువతపై ప్రత్యేక దృష్టి పెట్టి పరీక్షలు నిర్వహించనున్నారు.

అలాగే స్వయం సహాయక సంఘాలు (SHGs), శానిటరీ కార్మికులు, ఆశా వర్కర్లు మరియు ఆరోగ్య శాఖ నెట్‌వర్క్ సహాయంతో ప్రజల్లో అవగాహన పెంచనున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ఒక జిల్లా స్థాయి నివారణ మోడల్‌ను అభివృద్ధి చేసి తరువాత తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

జిల్లా పరిపాలన, ఆరోగ్య శాఖ, సామాజిక సంస్థలు మరియు కార్పొరేట్ భాగస్వామ్యంతో ఏర్పడిన ఈ పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్య మోడల్ ద్వారా తలసేమియా వంటి వ్యాధులను సమాజ స్థాయిలో నివారించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు వేయబడింది.

# ఇసామియా బజార్‌లో ఆధునిక అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దనసరి అనసూయ (సీతక్క)





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గర్భిణీ మహిళలు, బాలింతలు మరియు 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పోషణ, ఆరోగ్య సంరక్షణ మరియు ప్రారంభ విద్యా సేవలను అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.

మంగళవారం నాంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కోటి, ఇసామియా బజార్ ప్రాంతంలోని ఎఫ్.జె. లేన్స్‌లో నూతనంగా నిర్మించిన ప్రీఫాబ్రికేటెడ్ అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తో కలసి మంత్రి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునిక పాఠశాలల స్థాయిలో ప్రారంభ బాల్య విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. నూతనంగా ప్రారంభించిన ఈ కేంద్రంలో డిజిటల్ లెర్నింగ్ సాధనాలు, గేమిఫైడ్ విద్యా పరికరాలు, ఏఐ ఆధారిత రీడింగ్ అసిస్టెంట్, ఇమర్సివ్ లెర్నింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా మంత్రి 3డీ వీఆర్ హెడ్‌సెట్ ధరించి చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ లెర్నింగ్ విధానాన్ని పరిశీలించారు.

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు తగిన మౌలిక సదుపాయాలు లేకుండా కొనసాగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. రూ.16.44 లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రాలు కేవలం సంరక్షణ కేంద్రాలు మాత్రమే కాకుండా చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దే ముఖ్యమైన విద్యా కేంద్రాలని మంత్రి పేర్కొన్నారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం, అల్పాహారం అలాగే ఆటల ద్వారా నేర్చుకునే విద్యా సాధనాలు అందిస్తున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంగన్‌వాడీ వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫార్మ్‌లు అందజేస్తున్నామని చెప్పారు. చిన్నారులకు పాలు అందించే పైలట్ కార్యక్రమం ములుగు జిల్లాలో ప్రారంభమైందని, దాన్ని త్వరలో ఇతర జిల్లాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషకాహారం బలోపేతం చేసేందుకు "సుప్రభాత భోజనం" అనే అల్పాహార కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

1975లో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు పోషకాహారం మరియు ప్రారంభ సంరక్షణ అందించాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ కేంద్రాలను ప్రారంభించినట్లు మంత్రి గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాలు, విద్యా సౌకర్యాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

తమ ప్రాంతంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి, వారి శ్రేయస్సు పట్ల ఆసక్తిగా పర్యవేక్షించాలని మంత్రి కోరారు. చిన్నారుల ఆనందం , అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని అన్నారు.

తదుపరి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (×జణూ) ద్వారా గర్భిణీ మహిళలు, బాలింతలు , చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో చార్మినార్, గోల్కొండ, ఖైరతాబాద్, నాంపల్లి, సికింద్రాబాద్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 970 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు.



నాంపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఎఫ్.జె. లేన్స్ అంగన్‌వాడీ కేంద్రాన్ని మోడల్ అంగన్‌వాడీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఇసామియా బజార్ ప్రాంతంలోని 233 కుటుంబాలకు ఈ కేంద్రం సేవలు అందిస్తోంది. ఈ పరిధిలో 357 మంది పురుషులు, 360 మంది మహిళలు నివసిస్తున్నారు. ఇందులో 19 మంది చిన్నారులు, 4 మంది గర్భిణీ మహిళలు, 3 మంది బాలింతలు ఈ కేంద్ర సేవలను పొందుతున్నారు.

దీనిని ఆధునిక అంగన్‌వాడీ కోసం పైలట్ కార్యక్రమంగా చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో సంప్రదాయ భవనాల నిర్మాణంలో అనుమతులు మరియు అమలులో ఆలస్యం జరుగుతుందని, అలాంటి ఆలస్యాలను నివారించేందుకు ప్రీఫాబ్రికేటెడ్ నిర్మాణ విధానాన్ని అనుసరించి తక్కువ సమయంలో అంగన్‌వాడీ భవనాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు.

ఈ అంగన్‌వాడీ భవనాన్ని ప్రీఫాబ్రికేటెడ్ సాంకేతికతతో 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. బలమైన మైల్డ్ స్టీల్ ఫ్రేమ్ నిర్మాణం, ప్రీఫాబ్రికేటెడ్ సిమెంట్ ప్యానెల్ గోడలు, పీయూఎఫ్ రూఫ్ షీట్లు, ఈవీఏ ఫోమ్‌తో కూడిన ప్రీకాస్ట్ సిమెంట్ టైల్ ఫ్లోరింగ్, రెండు తలుపులు, చిన్నారులకు అనుకూలమైన మరుగుదొడ్డి యూనిట్, హ్యాండ్‌వాష్ బేసిన్ మరియు ట్యాపులు ఏర్పాటు చేశారు.చిన్నారుల మెదడు అభివృద్ధి , ప్రారంభ విద్య కోసం అవసరమైన సాఫ్ట్‌వేర్‌లు, విద్యా సాధనాలు కేంద్రంలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా విద్యా బొమ్మలు, గేమిఫైడ్ లెర్నింగ్ పరికరాలు మరియు ఏఐ ఆధారిత ప్రారంభ విద్యా వ్యవస్థలను కూడా అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు సరిత, జీహెచ్‌ఎంసీ గోల్కొండ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు అక్కేశ్వర్ రావు, ఆర్డీఓ హైదరాబాద్ రామకృష్ణ, నాంపల్లి తహసీల్దార్ నయీముద్దీన్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు మరియు సంబంధిత శాఖల అధికారులు ,గోషామహల్ కాంగ్రెస్ నాయకులు బద్దం సతీష్‌గౌడ్ ,బీఆర్‌ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ,దీలీష్ గానాతే, ఇసామియా బజార్ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అక్షర జ్యోతి కి ఘన నివాళులు భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 10 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిని, సావిత్రిబాయి పూలే, వర్ధంతి, అణగారిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా మహిళా విద్య కోసం, ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయం, పూణేలో, తన భర్త జ్యోతిరావు పూలే, తో కలిసి, దేశంలోనే మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి, ఎన్నో అవమానాలను ఎదుర్కొంటూ, అక్షర యజ్ఞాన్ని కొనసాగించారు, సావిత్రిబాయి కేవలం విద్య మాత్రమే కాకుండా, సతీసహగమనం, బాల్య వివాహాల నిర్మూలన, కోసం ఆమె అవిశ్రాంతంగా శ్రమించారు, ప్లేగు వ్యాధిగ్రస్తులకు, సేవచేస్తూ తన ప్రాణాలను అర్పించిన, ఆమె త్యాగం వెలకట్టలేనిది, నేటితరం మహిళలకు, స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన, ఆ మహనీయురాలి ఆశయాలను, స్మరించుకుంటూ, దేశవ్యాప్తంగా ఘన నివాళులు అర్పిస్తున్నారు......

## బాలికల చదువుకు ప్రోత్సాహం -- ఉచిత సైకిళ్లు పంపిణీ




**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 10:**బాలికలు చదువులో ముందుండి అన్నిరంగాలలో రాణించాలని అందుకు అవసరమైన సహాయ సహకారం ప్రభుత్వం అందిస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు ఉచితంగా బాలికలకు 100 సైకిళ్లు అందించే కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బాలికలకు సైకిళ్ల ను పంపిణి చేసారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలలో చదువుతూ వంద శాతం హాజరు ఉన్న బాలికలకు మంజూరు చేసి, మంగళవారం 21 మంది విద్యార్ధినులకు సైకిళ్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎస్బిఐరీజినల్ మేనేజర్, డిఈఓ విజయ కుమారి, విద్యార్థినులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా నాయకులు ఎండి వై పాషా










**ఖమ్మం ప్రతినిధి మార్చి 10 (ప్రజాబలం)** తెలంగాణ రాష్ట్ర బి ఆర్ టి యు అధ్యక్షులు రాంబాబు యాదవ్ అధ్యక్షతన జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు రాష్ట్ర సమావేశం ఏర్పాటు చేయడమైనది సమావేశ ముఖ్య ఉద్దేశం ఫిబ్రవరి జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేసినందుకు రివ్యూ మీటింగ్ మరియు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు మరియు మేడే కార్యక్రమాల గురించి మరియు తెలంగాణ ప్రజలకు 420 హామీలు ఇచ్చి అమలు చేయనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేక విధానాల్ని మరియు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు మార్చినందుకు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ సమావేశంలో ఇచ్చిన ఆటో డ్రైవర్ల హామీలను నెరవేర్చాలని మరియు ఆశాలకు ఇచ్చిన హామీలను కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని మూడు నెలలుగా ఆశా వర్కర్లకు జీతాలు ఇవ్వని ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చాలని ఈ సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షులు మారయ్య మినిమం బోర్డు మాజీ చైర్మన్ నారాయణ రావు హమాలి శీనన్న హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బి ఆర్ టి యు ఖమ్మం జిల్లా నాయకులు ఎండి వై పాషా సత్తార్ స్వామి చలపతిరావు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

## పార్టీ మార్పుపై కార్యకర్తల అభిప్రాయం తీసుకుంటా: జీవన్ రెడ్డి



హైదరాబాద్ మార్చ్ 10 : మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజే తన పరిస్థితి గురించి చెప్పానని కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ లో కొనసాగాలా వద్దా అనేది ఆలోచించేలా చేశారని అన్నారు. పార్టీ మార్పుపై జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, సమయం, సందర్భం వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటానని తెలియజేశారు. పార్టీ మార్పుపై కార్యకర్తల అభిప్రాయం తీసుకుంటానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యుత్ బిల్లు చెల్లించడానికి బిల్లుపై ప్రింటు సరిగ్గా రాక ప్రజల ఇబ్బందులు




**ఆందోల్ నియోజకవర్గశీ ప్రతినిధి మార్చి 10 ప్రజాబలం సంగారెడ్డి జిల్లా:** జోగిపేట విద్యుత్ శాఖ డివిజన్ పరిధిలోని, గ్రామాలలో విద్యుత్ బిల్లు చెల్లించడానికి, ఇచ్చే బిల్లులపై, ప్రింట్ ఇచ్చిన రోజు తప్ప రెండో రోజు ప్రింటు కనిపించకపోవడం వల్ల, లబ్ధిదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని, పలు గ్రామాలకు చెందిన, వారు తెలిపారు, విద్యుత్ బిల్ కలెక్టర్లు విద్యుత్ బిల్లు ఇచ్చినప్పటికీ, దానిపై ఎంత చెల్లించాలనేది కనిపించకపోవడంతో, విద్యుత్ బిల్లు ఎలా చెల్లించాలని, పలువురు తెలిపారు, విద్యుత్ శాఖ అధికారులను, ఈ బిల్లులు ఇలా ఇస్తున్నారు ఏమిటని, బిల్ కలెక్టర్లను అడిగితే మాకు ఇచ్చింది మేము చేస్తున్నామని, ప్రింటు సరిగా రాకపోతే, మేము ఏమి చేయలేమని, అది ఉన్న అధికారుల బాధ్యత అని తెలిపారు, విద్యుత్ శాఖ సంబంధిత అధికారులను, వివరణ కోరితే, అది మాకు తెలియదు, సంబంధిత అధికారులకు తెలుసని వారు అంటున్నారు, విద్యుత్ అధికారులు సకాలంలో, బిల్లులు చెల్లించని వారిపై జరిమానాలు విధించడం తెలుసు తప్ప, బిల్లు సక్రమంగా ఇవ్వకపోవడం ఏమిటని ప్రజల్లో చర్చనీయంగా మారింది......

# 99 రోజుల ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు శిక్షణ



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మార్చి 10:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 12వ తేదీన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు ఆదేశించారు. జూన్ 12వ తేదీ వరకు నిర్వహించే 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈనెల 12న కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల




ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై నేడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగా నైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామా పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులున్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీ లు , ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లా లోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే ఫోటో ప్రదర్శనను కూడా వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్ల ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 10 :** రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల ఆస్రా మసీదులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు, తోఫా పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాజలింగు, డి సి సి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుతో పాటు తోఫా అందిస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గానికి 750 తోఫా కిట్లు రాగా మందమర్రి మండలానికి 112 కేటాయించడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో మైనారిటీ షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మందమర్రి మున్సిపాలిటీలోని 19 వ వార్డులో గల కబరస్థాన్ కు ప్రహరీగోడ నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిర్మాణానికి గల సమస్యలను త్వరలోనే పరిష్కరించి నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో షాదిఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, త్రాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్, ఇతర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజాప్రతినిధులకు కార్యక్రమం అమలుపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేసి పలు రకాల వృత్తి విద్యలో శిక్షణ అందించి ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో ఎ టి సి ఏర్పాటు కొరకు భూమి మంజూరు చేయడం జరిగిందని, త్వరలో తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎ టి సి లలో వృత్తి విద్యలో శిక్షణ పొందిన నిరుద్యోగ యువతకు రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఈద్ కా తోఫా కార్యక్రమంలో భాగంగా ముస్లిం సోదరులకు కానుకలు అందజేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,ముస్లిం మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# విలేకరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తొలగించాలి

## కన్నెపెల్లి ఎస్సై కు ఫిర్యాదు చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 10 :** కన్నెపల్లి మండల కేంద్రశీలో కెజిబివి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో అక్రమాలు జరిగాయని, నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని వార్త రాసిన ఎన్కె 24 రిపోర్టర్ చంద్రశేఖర్ పై పోలీసులు ఎలాంటి విచారణ చేయకుండా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడాన్ని తీవ్రంగాఖండిస్తున్నామని, ఆయనపై పెట్టిన తప్పుడు కేసు రద్దు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జడ్పీటీసీ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడి వల్ల పోలీసులు తప్పుడు కేసు పెట్టారని అన్నారు.కాంగ్రెస్ నాయకులు దాడి చేస్తే వారిపై పెటీ కేసు పెట్టారని అన్నారు.బాధితునికి రక్షణ కల్పించాల్సిన పోలీసులు అన్యాయంగా కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విలేకరిపై తప్పుడు కేసు రద్దు చేయకుంటే పోలీస్ కమిష నర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ రోజు బాధితుడు చంద్రశేఖర్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు.అనంతరం పోలీసు స్టేషన్ కు వెళ్లి కాంగ్రెస్ నాయకుల పై చర్య తీసుకోవాలని ఎస్సై భాస్కరరావు కు వినతిపత్రం అందచేశారు. విచారణ చేయకుండా కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. తప్పుడు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.నాసిరకంగా పని చేస్తున్న కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దుచేయాలని, కాంట్రాక్ట్ పనిని ఇతరులకు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవ రెడ్డి,అజ్మీరా శ్రీనివాస్,కోయిల్కర్ గోవర్ధన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా గ్రామ దేవతలకు బండ్ల ఊరేగింపు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 10 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** టేక్మాల్ గ్రామంలోని దుర్గమ్మ,పోచమ్మ,గ్రామ దేవతల ఉత్సవాలు కనుల పండుగగా జరుగుతున్నాయి, రెండవ రోజు అమ్మ వార్లకు, ఉదయం ప్రత్యేక పూజలు చేశారు, భక్తులు అమ్మవార్లకు నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు, రంగురంగుల వస్త్రాలతో, వేపకొమ్మలు, మామిడి తోరణాలతో, అందంగా అలంకరించిన జాతర బండ్లను, ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు, డప్పు చప్పుళ్ళతో, డోలు వాయిద్యాలతో, ఆటపాటలతో డాన్స్ చేసుకుంటూ, ఉత్సాహంగా ఆలయం చుట్టూ, బండ్లను ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు, జాతర సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు, ఎలాంటి ఇబ్బందులు తలెత్ కుండా

ఉండేందుకు, అవసరమైన అన్ని ఏర్పాట్లను, టేక్మాల్ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, ఉప సర్పంచ్ మేకల కాడి శంకరయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ, వార్డు మెంబర్స్, గ్రామ ప్రజలు నిర్వాహకులు చేశారు, నేటి రాత్రి నుంచి మూడు రోజులపాటు, వానదేవుడు, అనే వీధి నాటకాన్ని, ప్రదర్శించనున్నారు, మంగళవారం ఉదయం అమ్మవార్లకు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు, సాయంత్రం గొల్లగూడెం నుంచి, బండి శిడిని ఊరేగింపుగా తీసుకువస్తారు, అధిక సంఖ్యలో ప్రజలు జాతర ఉత్సవాలను చూడడానికి తరలి వస్తున్నారు....

# తుకారాంగేట్ పోలీసేషన్ ను అడ్డగుట్ట దివిజన్ లోనే ఉంచాలి

## నార్త్ జోన్ ప్రాంతాలను లాలాగూడ పీఎస్లో కలుపవద్దు

## అడ్డగుట్ట డివిజన్ అబిలపక్ష, వివిధ పార్టీల నేతల డిమాండ్

## మాకు న్యాయం జరుగని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం



హైదరాబాద్ మార్చ్ 10 తుకారాంగేట్ పోలీసేషన్ పరిధిలో ఉన్న ప్రాంతాల సరిహద్దులను లాలాగూడ పోలీస్నేష నకు లింకు చేయొద్దని అడ్డగుట్ట డివిజన్ అబిలపక్ష, వివిధ పార్టీల నేతలు కోరారు. ఈ విషయమై పోలీస్ కమిషనర్ సజ్జనా రన్ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు వి.నరింగ్ రావు, సేవాలాల్ లంబాడా వేల్ఫిర్ అసోసేషన్ రాష్ట్ర అద్యక్షులు వి.శ్రీరాం నాయక్, సీపీఐ పార్టీ సికింద్రాబాద్ జోన్ కార్య దర్శి ఆర్.మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం మల్లేష్, టీడీపీ పార్టీ గ్రేటర్ నాయకుడు ఈ.చందర్ ముదిరాజ్, బీఎస్పీ సికింద్రా బాద్ ఇన్చార్జి నర్సింగ్రావు, సోషల్ వర్కర్(ఎంసీహెచ్ క్వార్టర్) మహ్మద్ ఆజీంల తో కలిసి మాట్లాడారు. మార్పులు చేర్పుల కారణంగా 2.కిలోమీటర్ల దూరం లొ ఉన్నా లాలాగుడా పోలిసు స్టేషన్ అడ్డగుట్ట, తుకా రాంగేట్ ప్రాంతవాసులు ఇబ్బందులు పడతారన్నారు.ముక్యంగా రవాణా సౌకర్యం లేని లాలాగూడ పీఎస్ కు అడ్డగుట్ట ప్రజలు రాత్రి పూట వెళ్ళాలంటే ఆప్రాంతం ఛీకటిగా నిర్మానుష్యం గా ఉన్నుద్దని ఇలాంటి ప్రాంతాన్ని మాకు లింకు కలుపడం సరైంది కాదన్నారు.గతనెల పొలిసు ఉన్నతాదికారులు ఇచ్చిన హామీని నేరవేర్చాలని,మాకు న్యాయం జరుగని పక్షం లో పెద్ద ఎత్తున ఆందోళన, ర్యాలీలు, రోడ్లపై వంటా వార్పు నిర్వహిస్తామని వారు హెచ్చరుంచారు. ఈ సమావేశం లో సేవాలాల్ లంబాడా వేల్ఫిర్ అసోసేషన్ అధ్యక్షులు వి.శ్రీరాం నాయక్, సీపీఐ పార్టీ సికింద్రాబాద్ జోన్ కార్య దర్శి ఆర్.మల్లేష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం మల్లేష్, టీడీపీ పార్టీ గ్రేటర్ నాయకుడు ఈ.చందర్ ముదిరాజ్, బీఎస్పీ సికింద్రా బాద్ ఇన్చార్జి నర్సింగ్రావు, సోషల్ వర్కర్(ఎంసీహెచ్ క్వార్టర్) మహ్మద్ ఆజీంలు ఉన్నారు.

# వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## అధికారులతో మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ :- వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు.

భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు.గత ప్రభుత్వం ఆర్భాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు

వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.


అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్దిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్కే కాలనీల్లో

కరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బడ్జెట్ ప్రతపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

హైదరాబాద్ మార్చ్ 10 డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం రామ్ నగర్ బస్తి వాసుల కోసం ఉచిత మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ క్యాంప్లో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు.ఈ కార్యక్రమానికి జి.మాధవి నేత్రుత్వం వహించారు.ఈ కార్యక్రమంలో సాధారణ వైద్య పరీక్షలతో పాటు దంత (డెంటల్) పరీక్షలు మరియు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సలహాలు మరియు ఉచిత మందులు అందించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను డెక్కన్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ వివిధ ప్రాంతాల్లో నిరంతరం నిర్వహిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ క్యాంప్ నిర్వహణలో సహకరించిన వైద్య బృందం, వాలంటీర్లు మరియు పాల్గొన్న ప్రజలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.





# పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరించాలి : గౌరవ్ గొగొయ్



న్యూ ఢిల్లీ మార్చ్ 10 ఇప్పటి వరకు లోక్ సభలో డిప్యూటీ స్పీకర్ లేరని కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగొయ్ తెలిపారు. డిప్యూటీ స్పీకర్ లేకుండానే లోక్ సభ నడుస్తోందని అన్నారు. స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాల అవిశ్వాస తీర్మానంపై చర్చ జరిగింది. లోక్ సభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. స్పీకర్ అవిశ్వాస చర్చకు 10 గంటలు కేటాయించారని, అవిశ్వాస తీర్మానంపై నెగ్గాలంటే 278 మంది సభ్యుల మద్దతు, ప్రస్తుతం లోక్ సభలో ఎన్డిఎకు 293 మంది సభ్యుల మద్దతు అవసరం అని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నప్పుడు.. స్పీకర్ ఓం బిర్లా తరచూ అంతరాయం కలిగించేవారని, పార్టీలకు అతీతంగా స్పీకర్ వ్యవహరించాలని గౌరవ్ గొగొయ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రసగంగానికి స్పీకర్ అనుమతించలేదని, 8 మంది విపక్ష సభ్యులను సరైన కారణం లేకుండానే స్పీకర్ ఓ బిర్లా సస్పెండ్ చేశారని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడిపై కాంగ్రెస్ ఎంపిలు దాడి చేసే అవకాశం ఉందని స్పీకర్ తప్పుడు ఆరోపణలు చేశారని, మైక్ ఇవ్వకుంటే విపక్షాల వాణి ప్రజలకు ఎట్లా తెలుస్తుందని ప్రశ్నించారు. లోక్ సభ ఎలా నడుస్తోందో దేశమంతా చూస్తోందని అన్నారు. వ్యక్తిగతంగా స్పీకర్ ఓం బిర్లాపై ఎలాంటి కోపం లేదని గౌరవ్ గొగొయ్ పేర్కొన్నారు.

# బాధితులకు భూదాన్ భూమిలోనే డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి: కవిత



హైదరాబాద్ మార్చ్ 10 వెలుగుమట్ల బాధితులకు మద్దతుగా తాము దీక్ష చేస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. భూదాన్ భూములు అంటేనే పేదలకు ఇచ్చిన భూములు అని అన్నారు. ఖమ్మంలో దీక్ష చేస్తుండగా అరెస్టు చేసి హైదరాబాద్ కు తరలించారు. హైదరాబాద్ లో తెలంగాణ జాగృతి కార్యాలయానికి కవిత చేరుకుని.. నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం 31 ఎకరాల పేదల భూమిని పెద్దవారికి ఇచ్చే ప్రయత్నం చేస్తోందని కవిత విమర్శించారు. సోమవారం మధ్యాహ్నం నుంచి తమ దీక్ష కొనసాగుతూనే ఉందని, బాధితులకు భూదాన్ భూమిలోనే డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితులకు ఇళ్లు ఇచ్చి..న్యాయం జరిగేదాకా నిరహార దీక్ష కొనసాగిస్తానని తెలియజేశారు. ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నా.. బాధితుల పరిస్థితి దారుణంగా ఉందని మండిపడ్డారు. భూదాన్ భూముల్లోని ఇళ్లను ఎందుకు కూలగొడుతున్నారని, పట్టాలు ఉన్న వారి ఇళ్లను ఎలా తొలగిస్తారు? అని ప్రశ్నించారు. విద్యార్థులకు పరీక్షలు ఉన్నామని తెలిసి కూడా ఇళ్లను తొలగించారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదల ఇళ్లంటే లెక్కలేదని ధ్వజమెత్తారు. వెలుగుమట్లలో ఏం జరిగిందో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలుసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాస్తున్నాం అని కవిత పేర్కొన్నారు.

# విజయ్... ఒంటరేనా...



చెన్నై, మార్చి 10, (న్యూస్ పల్స్) అరవ రాజకీయాల్లో తలపతి విజయ్ గురించి ఇప్పుడిలాంటి చర్చే జరుగుతోంది. ఎంట్రీ జరిగినంత అలవోకగా.. ఆయన పొలిటికల్ ప్రయాణం సాగడం లేదు. ఎంత సూపర్ స్టార్ అయితే ఏంటి.. తమిళ వెట్రి కళగం అధినేతకు పట్టపగలు చుక్కలు కనిపిస్తున్నట్టే ఉంది పరిస్థితి. అన్నీ సగంలోనే.. అంతా సగంలోనే.. బీస్ట్ రోస్ట్ అన్నట్టుగా మారింది తలపతి సిట్యుయేషన్. అటు ఆఖరి సినిమా.. ఇటు కొత్తగా పొలిటికల్ జర్నీ.. మరోవైపు సిబీఐ కేసులు.. ఇంకోవైపు ఫ్యామిలీ ఇష్యూస్? ఇలా నలుదిక్కులు నాన్‌స్టాప్ కష్టాలు అన్నట్టుగా ఉన్నాయ్ పరిస్థితులు. ఏ దిక్కు నుంచి ఎప్పుడు ఏ పిడుగు పడుతుందో అర్థం కావట్లేదు ఈ రీల్ హీరోకి..!సినిమాలు వదిలేసి రాజకీయం చేద్దామని వచ్చిన విజయ్.. ఇప్పటికీ పార్టీ నిర్మాణంపై దృష్టిపెట్టలేదు. ఎక్కడికెళ్లినా కుప్పలు తెప్పలుగా తరలివస్తున్న అభిమాన గణమే తప్ప?. పార్టీ వ్యవస్థీకృత నిర్మాణం ఇంకా పూర్తిగా జరగలేదు. ఎన్నికలేమో.. ఎంతో దూరంలో లేవు. దీంతో, పైస్థాయి నాయకత్వమే తప్ప.. కింది స్థాయిలో పార్టీని పటిష్ట పరిచే పరిస్థితులు ఏమాత్రం కనిపించడం లేదు. కేవలం విజయ్ ఇమేజ్ మాత్రమే ఇప్పటికీ టీవీకే ప్రధాన బలంగా తెలుస్తోంది. అంతేకాదు, ఎన్నికల్లో కలిసి వెళ్లే పొత్తులు కూడా లేక.. ఒంటరిగా మిగిలిపోయింది టీవీకే పార్టీ. ఈ పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలను విజయ్ ఎలా ఎదుర్కొంటారన్నది పొలిటికల్ వర్గాల్లో ఆసక్తిరేపుతోంది.ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ.. అదే వేదికపై ఎన్నికల హామీలు ప్రకటిస్తూ.. కొత్త పంథాలో ముందుకు సాగుతున్నారు. అయితే, ఈ విషయంలో పరోక్షంగా విజయ్‌ని టార్గెట్ చేస్తూ.. కీలక వ్యాఖ్యలు చేశారు తమిళనాడు సీఎం స్టాలిన్. ఎన్నికల హామీలను కొందరు ఇన్‌స్టాల్మెంట్స్‌లో ప్రకటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. డీఎంకే పథకాలను కాపీ కొడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు.రాజకీయంగా ఇలా ఉంటే.. మరోవైపు ఇండస్ట్రీ పరంగానూ.. ఇరకాటంలో పడిపోయారు విజయ్. ఒకప్పుడు విజయ్ సినిమా రిలీజ్ అవుతోందంటే.. కోలివుడ్‌లో ఉండే హడావుడి అంతా ఇంతా కాదు. రాజకీయరంగ ప్రవేశం చేస్తూనే సినిమాలకు గుడ్‌బై చెప్పిన విజయ్.. చివరి సినిమా జననాయగన్‌తో సిల్వర్ స్క్రీన్‌ని చించేద్దామనుకున్నారు. పొలిటికల్‌గానూ మైలేజ్ గెయిన్ చేయాలనుకున్నారు. కానీ, దానికి కూడా పరిస్థితులు అనుకూలించడం లేదు. సెన్సార్ బోర్డు చెక్ పెట్టేసింది. దీంతో, జననాయగన్ విడుదలే కన్ఫ్యూజన్‌గా మారింది. ప్రత్యేక సెన్సార్ స్క్రీనింగ్ మరోసారి వాయిదా పడి, మార్చి 17కు రీ షెడ్యూల్ కావడంతో.. ఇప్పుడీ సినిమా విడుదలవడమే సస్పెన్స్‌గా మారింది.41మంది ప్రాణంపోవడానికి కారణమైన కరూర్ తొక్కిసలాట ఘటన కూడా? విజయ్‌కే కాదు, ఆయన పార్టీకి కూడా రాచపుండులా తయారైంది. ఈ కేసు విచారణలో అఃఐ స్పీడు పెంచింది. ఇప్పటికే ఆయనను రెండుసార్లు విచారించిన దర్యాప్తు సంస్థ? మరోసారి విచారణకు హాజరు కావాలంటూ.. విజయ్‌కి నోటీసులు ఇచ్చింది. దీంతో, తమిళ రాజకీయాల్లో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే ఈ ఇష్యూలో ప్రత్యర్థులు విజయ్‌పై ముప్పేట దాడి చేస్తున్న వేళ? సీబీఐ మరింత స్పీడు పెంచడం కీలకంగా మారింది. అయితే, దర్యాప్తు సంస్థ నోటీసులపై స్పందించిన విజయ్.. 10రోజులు సమయం కావాలని అడిగినట్టు తెలుస్తోంది. దీంతో? తదుపరి విచారణ ఎప్పుడనే దానిపై? ఉత్కంఠ ఏర్పడింది!ఇంటగెలిచి రచ్చగెలవాలనే పెద్దల మాట? ఇప్పుడు విజయ్ విషయంలో కీలకంగా మారింది. అన్నీ ఒకెత్తయితే.. తన ఫ్యామిలీ నుంచి ఎదురవుతున్న పాట్లు అంతకంతకూ పెరుగుతున్నాయ్. విజయ్‌తో విడాకులు కావాలంటూ.. ఇప్పటికే చెంగల్‌పట్టు కోర్టులో పిటిషన్ వేసిన భార్య సంగీత? ఇటీవల మరో అనుబంధ పిటిషన్ వేశారు. తనను విజయ్ ఇంట్లో ఉండనివ్వాలన్న సంగీత? న్యాయపరమైన భరణం ఇప్పించాలంటూ కోర్టును అభ్యర్థించారు. ఓ నటితో సన్నిహితంగా ఉంటూ.. కుటుంబాన్ని విజయ్ పట్టించుకోవడం లేదంటూ తీవ్ర ఆరోపణలు చేసిన సంగీత? మరో అనుబంధ పిటిషన్‌ని కూడా దాఖలు చేయడం? తలపతిని తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. కుటుంబం విచ్చిన్నమై.. ఒక్కొక్కరు ఒక్కో చోట అన్నట్టుగా మారింది విజయ్ పరిస్థితి. మరి, బీస్ట్ రోస్ట్‌లా మారిన పరిస్థితులను? విజయ్ ఎలా అధిగమిస్తారన్నదే ఇప్పుడు రాజకీయంగా ఆసక్తిరేపుతోంది.

# గవర్నర్ మార్పు...అధికారమే లక్ష్యం

హైదరాబాద్, మార్చి 10, తెలంగాణ రాజ్‌భవన్‌లో సీన్ మళ్లీ మొదటికి వచ్చిందా? 'నిశ్శబ్దంగా' ఉన్న గవర్నర్ స్థానంలోకి 'చురుకైన' కొత్త గవర్నర్ రావడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో మళ్లీ ఏదో ఒక పెద్ద సంచలనమే రాబోతోందని అర్థమవుతోంది..తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రశాంతంగా అందరితో కలిసిపోయి కాలం గడిపేస్తుంటే ఉన్నట్టుండి ఆయనను మహారాష్ట్రకు మార్చడం, హిమాచల్ ప్రదేశ్ నుంచి శివ ప్రతాప్ శుక్లాను తీసుకురావడం చూస్తుంటే? ఇది కేవలం అడ్మినిస్ట్రేటివ్ మార్పునా లేక 2028 అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ వేసిన మాస్టర్ ప్లానా? అని రాజకీయ విశ్లేషకులు ముక్కున వేలేసుకుంటున్నారు.యూపీ రాజకీయాల్లో ఆరితేరిన శివ ప్రతాప్ శుక్లా గారు రాకతో ఇక రాజ్ భవన్ 'రిమోట్' ఎక్కడి నుంచి పనిచేస్తుందోననే ఆందోళన కాంగ్రెస్ వర్గాల్లో కనిపిస్తోంది.అసలు అసలైన 'ట్విస్ట్' ఇక్కడే ఉంది. మన టీజేఎస్ అధినేత కోదండరాం ఎమ్మెల్సీ సీటు దశాబ్దాల కాలక్షేపంలా మారితే ఇప్పుడు మంత్రి అజారుద్దీన్ కూడా ఆ 'త్రిశంకు స్వర్గంలో' చిక్కుకున్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక 6 నెలల్లోపు సభ్యత్వం ఉండాలి. సమయం దగ్గరపడుతోంది. క్యాబినెట్ పంపిన ఫైల్ ఇప్పుడు కొత్త గవర్నర్ టేబుల్ మీదకు వెళ్తుంది. ఆయన ఆ ఫైల్‌ను స్వీకరిస్తారా లేక "ఇది సెట్ అవ్వదు" అని పక్కన పెడతారా? సుప్రీంకోర్టు తీర్పుల దాకా ఎందుకు? 'రాజ్ భవన్ కోర్టు'లో ఏం జరుగుతుందన్నదే ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న.ఇప్పటిదాకా "రాజకీయంగా విరోధం.. పాలనాపరంగా మైత్రి" అని రేవంత్ సర్కార్ సాఫీగా నడిపిస్తోంది. కానీ, కొత్త గవర్నర్ రాకతో ఆ 'మైత్రి' కూడా ఎండమావిలా మాయమవుతుందేమోనన్న భయం అధికార పక్షాన్ని వెంటాడుతోంది. మొత్తానికి గవర్నర్ వ్యవస్థ ఇప్పుడు తెలంగాణలో మళ్లీ ఒక 'కీలక రాజకీయ అస్త్రం'గా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

# సంక్షేమ పథకాలకే 56 వేల కోట్లు

హైదరాబాద్, మార్చి 10, తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు కేవలం అంకెల గారడీగా కాకుండా, అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ రణక్షేత్రంగా మారబోతున్నాయి. ఒకవైపు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి శ్వేతపత్రం డిమాండ్‌తో సర్కారును కార్నర్ చేస్తుంటే, మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వ అప్పుల చిట్టాను విప్పుతూ ఎదురుదాడికి దిగుతున్నారు. సుమారు 3 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు కసరత్తు జరుగుతున్న వేళ, రాష్ట్ర ఖజానా అసలు స్థితిగతులపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సంక్షేమం స అభివృద్ధి మధ్య సమతూకం పాటించడం ఇప్పుడు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కత్తిమీద సాములా మారింది.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అప్పుల ఊబి వేధిస్తోంది. గత పదేళ్లలో అప్పులు రూ.7.5 లక్షల కోట్లకు చేరాయని ముఖ్యమంత్రి ఆరోపిస్తుండగా, అధికారిక లెక్కలు భిన్నంగా ఉన్నాయి. అయితే, ఏ లెక్క చూసినా నెలకు వేల కోట్ల రూపాయలు కేవలం వడ్డీల చెల్లింపులకే వెచ్చించాల్సి వస్తోంది. ఈ డెట్ ట్రాప్ నుంచి బయటపడి, కొత్త ప్రాజెక్టులకు నిధులు మళ్లించడం ప్రభుత్వానికి అతిపెద్ద సవాలు. అప్పు తెచ్చి పప్పు కూడు అన్నట్లుగా కాకుండా, ఆదాయ వనరులను పెంచుకోవడమే ఏకైక మార్గమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారంటీలు బడ్జెట్‌లో సింహభాగాన్ని ఆక్రమించనున్నాయి. రైతు భరోసా, మహాలక్ష్మి, గృహజ్యోతి వంటి పథకాల అమలుకు ఏటా రూ. 56,000 కోట్ల పైచిలుకు నిధులు అవసరమని అంచనా. ఎన్నికల వాగ్దానాలను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉన్న ప్రభుత్వం, ఈ నిధుల కోసం ఇతర శాఖల కేటాయింపుల్లో కోత విధిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తూనే, మౌలిక సదుపాయాలను విస్మరించకూడదనే ఒత్తిడి సర్కారుపై ఉంది.రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడి వ్యయం విషయంలో ప్రభుత్వం కొంత వెనుకబడి ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. బడ్జెట్‌లో రూ. 36,000 కోట్లు కేటాయించినా, క్షేత్రస్థాయిలో ఖర్చు ఎంత అన్నదే కీలకం. జీతాలు, పెన్షన్లు వంటి రెవెన్యూ వ్యయం భారంగా మారుతున్న తరుణంలో, సాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణం వంటి ఆస్తుల సృష్టికి నిధులు తగ్గిస్తే దీర్ఘకాలంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. సంక్షేమంతో పాటు సంపద సృష్టిని కూడా సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం నెరవేరాలంటే, ఆదాయ మార్గాలను గణనీయంగా పెంచుకోవాలి. అటవీ, ఎక్సైజ్, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయంతో పాటు కేంద్రం నుంచి రావాల్సిన పన్నుల వాటా, గ్రాంట్లపై రాష్ట్రం ఆశలు పెట్టుకుంది. కేంద్రంతో సఖ్యతగా ఉంటూనే నిధులు రాబట్టుకోవడం రాజకీయంగానూ, ఆర్థికంగానూ ఇప్పుడు అనివార్యం. ఈ బడ్జెట్ సమావేశాలు తెలంగాణ ఆర్థిక దిశను నిర్దేశించనున్నాయి. కిషన్ రెడ్డి డిమాండ్ చేసినట్లుగా ప్రభుత్వం పారదర్శకంగా వివరాలు వెల్లడిస్తుందా? లేక రాజకీయ ఆరోపణలకే పరిమితమవుతుందా అన్నది చూడాలి. సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచుతూనే, ఆర్థిక క్రమశిక్షణను పాటించడమే రేవంత్ సర్కార్ ముందున్న అసలైన పరీక్ష.

# హెచ్ బీ కాలనీలో ఎల్ఐజీ, ఎంఐజీలు

హైదరాబాద్, మార్చి 10, పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారం చేసే దిశగా తెలంగాణ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది. హైదరాబాద్ శివారులో ఎల్ఐజీ, ఎంఐజీ( వర్గాలకు తక్కువ ధరలకే ఇళ్లను కట్టించి ఇవ్వడానికి ప్రణాళికలు రచిస్తోంది. అందుకు కావాల్సిన స్థలాలపై తాజాగా హౌసింగ్ బోర్డు దృష్టిసారించింది. ఈనెల 25 నుంచి ఏప్రిల్ 4 వరకు కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్) పరిధిలోని హౌసింగ్ బోర్డు, దక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ల్యాండ్ హోల్డింగ్స్ స్థలాలను గుర్తించి వాటికి రక్షణ గోడలను నిర్మించాలని డిసైడ్ అయింది.ఈ 11 రోజుల్లోనే ఆయా పేద, మధ్యతరగతి ప్రజలకు స్థల సేకరణ, ఇళ్ల నిర్మాణంపై డీపీఆర్ తయారీకి ప్రణాళిక రూపొందించనుంది. హౌసింగ్ బోర్డుకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సమస్యల పరిష్కారానికి ఏప్రిల్ 5 నుంచి 14 వరకు కేటాయింపుదారులతో కాలనీల వారీగా అధికారులు సమావేశాలను నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 23 వరకు గ్రీవెన్స్ కాల్ సెల్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ మేరకు ప్రభుత్వం ఎఫర్డబుల్ హౌసింగ్ పాలసీని సిద్ధం చేస్తోంది. ఈ నెలాఖరులోగా మార్గదర్శకాల ముసాయిదాను సర్కార్ రూపొందించనుంది. పాలసీ రూపకల్పనకు 'రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్' ద్వారా ఇప్పటికే సీబీఆర్ఐ కన్సల్టెన్సీ సంస్థను సైతం ఎంపిక చేసింది.తెలంగాణ రైజింగ్ విజన్-2047లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో పీపీపీ పద్ధతిలో పేదలు, మధ్యతరగతి వారికి ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి సర్కార్ ఏర్పాట్లు చేస్తోంది. మొత్తం మూడు దశల్లో ఈ ఇళ్ల సముదాయాలను నిర్మించనున్నట్లు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ ఫోర్త్ సిటీలోనూ పెద్దఎత్తున గృహ సముదాయాల నిర్మాణాన్ని చేపట్టనుంది. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ తక్కువ ఆదాయ, మధ్య తరగతి పరిధిలోకి వచ్చే జనాభా ఎక్కువగా ఉంటున్నారు. వీరికి కూడా సొంత ఇల్లు కొనుక్కోవాలనే కోరిక ఉన్నప్పటికీ.. అక్కడ కూడా ధరలు భారీగా పెరిగిపోవడంతో అద్దె ఇళ్లలోనే నివాసం ఉంటున్నారు. అందుబాటు ధరలో ఇళ్లు, ఫ్లాట్లు ఉంటే వీరి సొంతింటి కలను నిజం చేసుకోవచ్చు.ఈ మేరకు టైర్ -2 పట్టణాల్లోనూ ఇళ్ల టవర్లను ఏర్పాటుచేసేలా సర్కార్ మార్గదర్శకాలను రెడీ చేస్తోంది. కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలో గృహనిర్మాణశాఖ స్థలాలను ఇప్పటికే గుర్తించింది. ఆయా ప్రాంతాల్లో ఇళ్ల సముదాయాలు నిర్మించి అల్ప ఆదాయ, మధ్యతరగతి వారికి తక్కువ ధరలకే అందించాలని సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది

# 50 లక్షల ఓట్ల తొలగింపు..?

హైదరాబాద్, మార్చి 10, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ తెలంగాణలో ఏప్రిల్, మే నెలల్లో జరగనుంది. ఈ ప్రక్రియ ద్వారా సుమారు 50 లక్షల ఓట్లదాకా బారీగా తొలగింపు జరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. గడిచిన పదిహేనేళ్లలో రెండు మూడు చోట్ల ఓట్లు నమోదు చేసుకుని అన్నిచోట్లా కొనసాగుతున్న వారి డూప్లికేట్ ఓట్లు ఇకపై కొనసాగవని ఈసీ అధికారులు చెప్తున్నారు. తెలంగాణా వ్యాప్తంగా వున్న 3.35 కోట్ల ఓట్లు ఈ సవరణ తర్వాత 2.75 లేదా 2.80 కోట్లకు తగ్గిపోయే అవకాశముంది. పట్టణీకరణ, ఉపాధి అవకాశాల వల్ల ఇటీవల చాలామంది హైదరాబాద్ కు వలస వచ్చి స్థిరపడుతున్నారు. ఐనప్పటికీ వారి స్వంత గ్రామాల్లో కూడా ఓట్లు కొనసాగిస్తూ సందర్భాన్నిబట్టి రెండు చోట్లా ఓటు వినియోగించుకుంటున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ వచ్చిన వారు ఇక్కడ ఓటు నమోదు చేసుకున్నారు. రెండు రాష్ట్రాల్లోనూ అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతుండటం వల్ల రెండు చోట్లా ఓటు వినియోగించుకుంటున్నారు. తాజా సవరణ జరిగితే ఆ డూప్లికేషన్కు అవకాశం ఉండదు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కలిపి మొత్తంగా 87 లక్షల ఓట్లు ఉన్నాయి. అందులో ఈ రకమైన డూప్లికేట్ ఓట్లు సుమారు 20 లక్షలదాకా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. వీరిలో ఆంధ్రప్రదేశ్ జిల్లాలనుంచి వచ్చినవారితోపాటు తెలంగాణ గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చి రాజధాని నగరంలో స్థిరపడి ఓటు నమోదుచేసుకున్నవారూ ఉన్నారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా జరుగుతోంది. హైదరాబాద్ తోపాటు జిల్లాల్లోని వివిధ ప్రధాన పట్టణాలకు వలసలు పెరిగాయి. పెద్ద పట్టణాలైన వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్ లాంటి పట్టణాల్లో ఓటర్లు భారీగా పెరిగారు. ఆమేరకు ఆయా పట్టణ పరిసర గ్రామాల్లో ఓటర్ల సంఖ్య తగ్గాలి కానీ వారు ఓటు మాత్రం రెండు చోట్లా కొనసాగిస్తున్నారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ద్వారా గ్రామీణ తెలంగాణలో కూడా సుమారు మరో 30 లక్షల ఓట్లదాకా తగ్గొచ్చని అంచనా. కొన్ని చోట్ల గ్రామాల్లో ఓటు కొనసాగించేందుకు ప్రాధాన్యత ఇవ్వగా కొందరు స్వగ్రామాల్లోనే ఓటు కొనసాగింపునకు సుముఖంగా వున్నారు. ఏది ఏమైనా రెండు చోట్ల మాత్రం ఓటు ఉండకుండా వుండేందుకు ఈసీ అన్ని జాగ్రత్త చర్యలూ తీసుకుంటోంది.బూత్ లెవల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఎన్యూమరేటర్ల ద్వారా మొదట ప్రతీ ఇల్లూ సర్వేచేసి ప్రాథమిక జాబితారూపొందిస్తారు. ఆ సమయంలో ఓటరు స్వయంగా అందుబాటులో ఉండి అక్కడే తన ఓటు కొనసాగించాల్సిందగా చెప్పవచ్చు. లేదా మీ తరఫున ఆ ఇంటి యజమాని తగిన డాక్యుమెంటు ఆధారాలిచ్చి ఫారంలో సంతకం చేసినా సరిపోతుంది. ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ఓట్లున్నట్టు గుర్తించేందుకు ఈసీ ఓ ప్రత్యేక సాఫ్ట్ వేర్ వినియోగించబోతోంది. డెమోగ్రఫీ సిమిలర్ ఎంట్రీస్ ను పరిశీలిస్తారు. పేరు, తండ్రిపేరు, వయసు, చిరునామా ల్లో సిమిలారిటీ వుంటే వాటిని గుర్తించి నోటీసులు ఇస్తారు. ఎవరైతే ఈ రకమైన ఆధారాలు ఇవ్వరో ఆ ఓటు తొలగిస్తారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) మొత్తం 4 దశల్లో జరుగుతుంది. మొదటిది డోర్ టు డోర్ సర్వే – మీ బూత్ లెవల్ ఆఫీసర్లు ప్రతీ ఇంటికీ వెళ్లి సర్వేచేస్తారు. రెండవది – ఆ సర్వే ఆధారంగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల రూపొందిస్తారు. వాటి ముసాయిదా జాబితా విడుదలచేస్తారు. మూడవ దశ – జాబితాలో ఏవైనా తప్పులున్నా, ఓటు నమోదు కాకున్నా అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరించి సవరిస్తారు. నాలుగవది ఫైనల్ ఓటర్ల జాబితా. ఇప్పటికే ఎన్నికలు జరిగిన బీహార్, త్వరలో ఎన్నికలు జరగబోతోన్న బెంగాల్ , తమిళనాడు తదితర రాష్ట్రాలో ఈ ఎస్ ఐ ఆర్ పై పలు ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీ, లేదా యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా ఓ వర్గానికి లేదా రాజకీయంగా తమకు వ్యతిరేకుల ఓట్లను వలసుల పేరిట తొలగిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మరి తెలంగాణలో ఎలా నిర్వహిస్తారో ప్రక్రియ ప్రారంభమైతే గానీ తెలియదు.

# భారీగా సోలార్ ఉత్పత్తికి సింగరేణి ప్రణాళికలు

అదిలాబాద్, మార్చి 10, పర్యావరణహిత గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భాగంగా సింగరేణి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. కార్మికుల నివాస గృహాలపై రూఫ్ టాప్ సౌర ఫలకాలను ఏర్పాటు చేయాలని డిసైడ్ అయింది. ఈ మేరకు సంస్థ ఏర్పాట్లు చేస్తోంది.

సుమారు రూ. 65 కోట్ల వ్యయంతో 15 వేల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల సంస్థపై ప్రతి నెలా పడుతున్న రూ. 50–60 కోట్ల విద్యుత్ బిల్లుల భారం కొంత మేర తగ్గనుంది.సింగరేణి సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా సింగరేణి ఏరియాల్లోని కార్మికుల నివాస గృహాలపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసి విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం అనువైన నివాస గృహాలను గుర్తించేందుకు ఆరు నెలల క్రితమే సింగరేణి అధికారులు సర్వే నిర్వహించారు. ఎక్కడైతే చెట్లు, నీళ్ల ట్యాంకులు లేకుండా ఖాళీగా నివాస గృహాలు ఉన్నాయో.. వాటిపై ఈ ప్యానళ్లు ఏర్పాటు చేసి సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా సింగరేణి యాజమాన్యం గతేడాది డిసెంబర్‌లో ఓ సంస్థతో అగ్రిమెంట్ సైతం కుదుర్చుకుంది. పదేళ్లపాటు ఈ సంస్థనే కార్మికుల ఇళ్లపై సోలార్ నిర్వహణ బాధ్యత చేపట్టనుంది.సింగరేణి క్వార్టర్లలో కార్మికుల గృహ విద్యుత్తు వినియోగానికి ప్రస్తుతం నెలకు సుమారుగా రూ.50 నుంచి 60 కోట్ల మేర చెల్లిస్తోంది. రూఫ్ టాప్ సౌర విద్యుత్తుతో సింగరేణికి ఆ భారం చాలా వరకు తగ్గనుంది. అన్ని ఏరియాల వ్యాప్తంగా 15 వేల కిలోవాట్ల మేర సౌర విద్యుత్తును ఉత్పత్తి చేయాలని సంస్థ టార్గెట్‌గా పెట్టుకుంది. ఇందు కోసం రూ.65 కోట్ల ఖర్చు చేయనుంది.

ఉద్యోగుల గృహాలకు వినియోగించగా మిగిలిన మొత్తాన్ని గ్రిడ్‌కి అనుసంధానించనున్నారు. ఈ మేరకు 800 మెగావాట్ల సౌర విద్యుత్తు ఉత్పత్తే లక్ష్యంగా ఇప్పటికే పలు ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఈ ప్లా?ంట్ల ద్వారా ప్రస్తుతానికి 500 మెగావాట్ల వరకు లక్ష్యాన్ని సాధించింది. రూఫ్‌టాప్ సౌర విద్యుత్తు పనులు త్వరలో ప్రారంభం అవుతాయని మణుగూరు వర్క్‌షాపు డీజీఎం శ్రీకాంత్ తెలిపారు. సౌర ఫలకలు ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామని అన్నారు.

కాగా, సింగరేణి సంస్థ చేపట్టిన ఈ రూఫ్ టాప్ సౌర విద్యుత్ ప్రాజెక్టు వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా.. ప్రతి నెలా కార్మికుల గృహ విద్యుత్ వినియోగం కోసం సంస్థ వెచ్చిస్తున్న రూ. 50 నుంచి 60 కోట్ల భారం గణనీయంగా తగ్గుతుందని చెబుతున్నారు. 15 వేల కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా సంస్థకు దీర్ఘకాలికంగా ఆర్థిక పొదుపు చేకూరుతుందని అంటున్నారు. పర్యావరణ పరంగా చూస్తే.. బొగ్గు ఆధారిత విద్యుత్తుపై ఆధారపడటం తగ్గి, కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయని..ఇది గ్రీన్ ఎనర్జీ లక్ష్యానికి దోహదపడుతుందని వెల్లడిస్తున్నారు. గృహ అవసరాలకు పోగా మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు అనుసంధానించడం ద్వారా అదనపు శక్తి వనరుగా మారుతుందని చెబుతున్నారు.

ఇది సంస్థ ఆర్థికాభివృద్ధికే కాకుండా.. సింగరేణిని పర్యావరణ హితమైన తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని అంటున్నారు.

## వార్ ఎఫెక్ట్... తగ్గిన యూరియా ఉత్పత్తి

అదిలాబాద్, మార్చి 10, రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతులకు యూరియా కొరత తప్పదని, వ్యవసాయ రంగంపై దీని ప్రభావం పడుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్-అమెరికా సంయుక్తంగా దాడులు చేస్తున్నాయి. ఇరానే సైతం ప్రతిదాడులకు దిగుతుండటంతో భీకర యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధం ఎఫెక్ట్ మిగతా ప్రపంచ దేశాలపై పడుతోంది. తాజాగా.. రామగుండం ఎరువుల కర్మాగారంలో యూరియా ఉత్పత్తిపై యుద్ధం ప్రభావం చూపుతోంది. ఈ కార్మాగారం పూర్తిగా గ్యాస్ ఆధారితంగా పనిచేస్తుంది. పశ్చిమాసియా దేశాల నుంచే ఇక్కడకు గ్యాస్ సరఫరా అవుతోంది. ప్రస్తుతం కర్మాగారానికి గ్యాస్ కొరత ఏర్పడటంతో ఈ నెల 6 నుంచి ఉత్పత్తి సామర్థ్యాన్ని అధికారులు సగానికి తగ్గించారు. సరఫరాలో అంతరాయం ఇలాగే కొనసాగితే యూరియా ఉత్పత్తి మరింత క్షీణించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.రామగుండం కర్మాగారం రోజువారీ యూరియా ఉత్పత్తి లక్ష్యం 3,850 టన్నులు. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఉత్పత్తిని సగానికి తగ్గించారు. ఇక్కడి విద్యుదుత్పాదక కేంద్రం కూడా గ్యాస్ ఆధారంగానే నడుస్తోంది. దీంతో విద్యుదుత్పత్తి కూడా నిలిచిపోనుంది. ప్రత్యామ్నాయ అత్యవసరాలకు ఎన్‌పీడీసీఎల్ విద్యుత్తును వినియోగంలోకి తెచ్చుకునే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. గత ఐదు నెలలుగా ఎలాంటి అంతరాయాలు లేకుండా ఆర్ఎఫ్‌సీఎల్‌లో యురియా ఉత్పత్తి కొనసాగుతుండగా.. ప్రస్తుతం నిలిపివేయాల్సిన పరిస్థితులు రానున్నాయనే అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రామగుండం ఎరువుల కర్మాగారంలో యూరియా వార్షిక ఉత్పత్తి టార్గెట్ 12.7 లక్షల టన్నులు. ఈ ఏడాది ప్రారంభంలోనే అత్యధిక కాలం ఫ్యాక్టరీ షట్‌డౌన్‌లోనే ఉంది. దీంతో ఫిబ్రవరి నెలాఖరు వరకు 8.5 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి మాత్రమే జరిగింది. ఈనెల 6 వరకు 1,800 టన్నుల యూరియా ఉత్పత్తి నమోదైంది. దేశవ్యాప్తంగా గ్యాస్ ఆధారిత ఎరువుల కర్మాగారాల్లో ఇంచుమించు ఇదే పరిస్థితి నెలకొందని అధికారులు చెబుతున్నారు. యూరియా ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం రైతులపై పడే అవకాశం ఉంది. రైతులు ఖరీఫ్ సీజన్ సాగు కోసం సిద్ధమవుతున్నారు. మరో 3 నెలల్లో సీజన్ ప్రారంభం కానుంది.

## నాగర్కర్నూల్లో వేలాది కోళ్ల మృత్యువాత

నాగర్ కర్నూలు జిల్లా లో వేల సంఖ్యలో కోళ్లు మృత్యువాతపడ్డాయి. సోమవారం ఒకేరోజు 10 వేల కోళ్ల మృతి చెందాయి. అంతు చిక్కని వైరస్ జిల్లా పౌల్ట్రీ రైతులను వణికిస్తుంది. పెద్దకొత్తపల్లి, నాగర్కర్నూల్ మండలాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఫోరెన్సిక్ నిపుణుల బృందం విచారణ కోసం రంగంలోకి దిగింది. రైతులు మాత్రం బర్డ్ ఫ్లూగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# గ్రేటర్ లో పట్టు సాధ్యమేనా

హైదరాబాద్, మార్చి 10, తెలంగాణ రాజకీయాలకు గుండెకాయ వంటి హైదరాబాద్‌లో ఇప్పుడు ముందస్తు రాజకీయ వేడి రాజుకుంది. మొన్నటి వరకు ఒకే గొడుగు కింద ఉన్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు మూడు ముక్కలు (హైదరాబాద్, మల్కాజిగిరి, సైబరాబాద్) కావడంతో, పాత సమీకరణాలు చెదిరి కొత్త పొత్తులు, ఎత్తుగడలకు తెరలేచింది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీల మధ్య నలిగిపోతున్న భారత్ రాష్ట్ర సమితి నేతలు ఇప్పుడు తమ రాజకీయ భవిష్యత్తు కోసం పక్కచూపులు చూస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ని మూడు వేర్వేరు కార్పొరేషన్లుగా విభజించాలని నిర్ణయించడం ఈ మొత్తం గందరగోళానికి ప్రధాన కారణం. 150 డివిజన్లతో హైదరాబాద్, 74 డివిజన్లతో మాల్కాజిగిరి, 76 డివిజన్లతో సైబరాబాద్ కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం డివిజన్ల సంఖ్య 150 నుంచి 300కి పెరగడం, సరిహద్దుల పునర్విభజన జరగడంతో చాలామంది సిట్టింగ్ కార్పొరేటర్లకు తమ పట్టున్న ప్రాంతాలు చేజారుతాయనే భయం పట్టుకుంది. ఈ రీ-ఆర్గనైజేషన్ వల్ల గ్రామీణ ప్రాంతాలు పట్టణ కార్పొరేషన్లలో కలవడంతో ఓటు బ్యాంకు సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి.2016 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 99 సీట్లు, 2020లో 56 సీట్లకు పరిమితమైంది. ఒకప్పుడు జీహెచ్ఎంసీపై తిరుగులేని ఆధిపత్యం చలాయించిన బిఆర్ఎస్ పరిస్థితి రోజురోజుకూ దిగజారుతూ వస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆ పార్టీలో నైతిక స్థైర్యం దెబ్బతింది.ఈ తరుణంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి 'ఆపరేషన్ ఆకర్ష్'కు పదును పెట్టాయి. అధికారంలో ఉండటం వల్ల నిధుల కేటాయింపు, అభివృద్ధి పనుల ఆశ చూపి నేతలను ఆకర్షిస్తోంది. ఇప్పటికే మేయర్, డిప్యూటీ మేయర్ వంటి కీలక నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడం పార్టీకి పెద్ద దెబ్బ. పట్టణ ప్రాంతాల్లో తమకున్న పట్టును మరింత పెంచుకోవాలని బీజేపీ చూస్తోంది. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకోవడం ఆ పార్టీకి కొండంత బలాన్నిచ్చింది. గులాబీ పార్టీ నుండి అసంతృప్త నేతలను చేర్చుకుని, 300 డివిజన్లలో బలమైన అభ్యర్థులను నిలబెట్టాలని కమలనాథులు భావిస్తున్నారు.ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్లు, టికెట్ ఆశావహులు తమ అనుచరులతో మంతనాలు జరుపుతున్నారు. "గులాబీ పార్టీలో ఉంటే భవిష్యత్తు ఉంటుందా? లేక కాంగ్రెస్, బీజేపీలలో చేరి టికెట్ హామీ పొందాలా?" అనే సందిగ్ధంలో వారున్నారు. మార్చి చివరి వారం లేదా ఏప్రిల్ మొదటి వారం నాటికి మెజారిటీ నేతలు తమ పార్టీ మార్పుపై ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు బీఆర్ఎస్ కేడర్‌ను కాపాడుకోవడం ఆ పార్టీకి ఇప్పుడు కత్తిమీద సామేనని చెప్పొచ్చు. కొత్త అభ్యర్థులను వెతుక్కోవడం, ఉన్నవారిని బుజ్జగించడం నాయకత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ఉన్నప్పటికీ, హైదరాబాద్ నగర పరిధిలో క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగం బలహీనంగా ఉంది. వచ్చే 'రెడీమేడ్' నేతలే వీరికి ఆధారం. ఇక పట్టణ ఓటర్లు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నా, 300 మంది సమర్థవంతమైన అభ్యర్థులను వెతకడం వారికి పెద్ద టాస్క్.మొత్తానికి గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ చదరంగంగా మారింది. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు కేవలం పాలనా సౌలభ్యం కోసమేనా లేక రాజకీయంగా గులాబీ పార్టీకిను దెబ్బతీయడానికా అన్నది పక్కన పెడితే.. ఈ వలసల పర్వం మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కొత్త ప్రకంపనలు సృష్టిస్తోంది. రాబోయే కార్పొరేషన్ ఎన్నికలే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు రిహార్సల్స్‌గా మారనున్నాయి.

# వినాయక ఆలయంలో చోరీ

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్ నగర్ వినాయక ఆలయంలో సోమవారం అర్ధరాత్రి చోరీ వెలుగుచూసింది. ఆలయం తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దుండగులు సుమారు 6 తులాల బంగారు ఆభరణాలు, 8 కిలోల వెండి, ఆలయ హుండీని పగులగొట్టి, 90,000 రూపాయల నగదును దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్లూస్ టీం సహాయంతో వేలిముద్రలు,ఇతర ఆధారాలను సేకరిస్తున్నారు. ఆలయ పరిసరాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

## భారీగా ఎన్ డి పి ఎల్ మద్యం పట్టివేత

## రూ.3.68 లక్షల మద్యం స్వాధీనం ,18 కేసులు నమోదు




రంగారెడ్డి ఎక్సైజ్ యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శానవాజ్ ఖాసీం ఆదేశాల మేరకు ఎయిర్పోర్టు నుంచి వస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. ఢిల్లీ గోవా ప్రాంతాల నుంచి వస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఢిల్లీ, గోవా నుంచి మద్యం వస్తున్నట్లుగా సమాచారం రావడంతో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ బి, సి అండ్ డి టీముల సిఐలు భిక్షా రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు సిబ్బంది కలిసి రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ బయట రోడ్డుపై వాహనాలు తనిఖీలు చేపట్టారు.

ఈ తనిఖీల్లో 99 ఢిల్లీ గోవాకు చెందిన మద్యం బాటిల్లను సీజ్ చేశారు. శంషాబాద్ రోడ్డు లో శంషాబాద్ డిటిఎఫ్ సిఐ ప్రవీణ్ కుమార్, శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ కిరణ్, చేవెళ్ల ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, శంషాబాద్ సిఐ దేవేందర్ రావు సిబ్బంది కలిసి ఎయిర్పోర్టు నుంచి వస్తున్న ఎన్డిపిఎల్ మద్యాన్ని పట్టుకోవడానికి శంషాబాద్ రోడ్ లో వాహనాలను తనిఖీ చేశారు.

85 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. 12 మంది పై కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల్లో 1084 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం బాటిల్ల విలువ రూ.3.68 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు.

# అద్భుత శిల్ప కళకు నిలయం

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం

తిరుపతి / ఒంటిమిట్ట, 10 మార్చి కడప జిల్లాలోని పవిత్ర క్షేత్రం ఒంటిమిట్టలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయం అద్భుత శిల్ప సంపదకు నిలయంగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలోని శిల్పాలు విజయనగర కాలం శిల్పకళ వైభవాన్ని స్మరింపజేస్తాయి. ముఖ్యంగా రంగమండపంలోని యాళి స్తంభాలు దర్శనార్థులను ఆకట్టుకుంటాయి. భారీ గండశిలలను యాళి స్తంభాలుగా మలచిన తీరు శిల్పుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తుంది.రాయల వంశ కాలంలో నిర్మితమైన అనేక ఆలయాలలో యాళి స్తంభాలు కనిపిస్తాయి. అయితే ఒంటిమిట్ట ఆలయంలో ఒక్కో స్తంభం మధ్యలో నిలువుగా ఖాళీ స్థలం ఉండి, అందులో ఒక వ్యక్తి కూర్చోగలిగే విధంగా ఉండటం ప్రత్యేకతగా నిలుస్తుంది. రంగమండపంలోని స్తంభాలపై పురాణ ఘట్టాలను ప్రతిబింబించే శిల్పాలు ఎంతో అందంగా చెక్కబడి భక్తులను మంత్రముగ్ధులను చేస్తాయి. వాటిలో రెండు స్తంభాలు సంప్రదాయ పేట్రస్ శైలిలో ప్రత్యేకంగా తీర్చిదిద్దబడి ఆకర్షణీయంగా నిలుస్తాయి.ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం చరిత్రపురాణాల ప్రకారం త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు సీతా లక్ష్మణ సమేతుడై దండకారణ్యంలో సంచరిస్తున్న సమయంలో, సీతాదేవి దప్పిక తీర్చేందుకు భూమిలోకి బాణం సంధించగా అక్కడ నీటి బుగ్గ ఉద్భవించింది. అదే నేటి ఒంటిమిట్టలోని పవిత్ర రామతీర్థంగా భావిస్తారు.రావణ సంహారం కోసం శ్రీరాముడికి సహకరించిన జాంబవంతుడు సేవించిన శ్రీ సీతా లక్ష్మణ సమేత రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట ఆలయంలో కొలువై ఉన్నారని భక్తుల విశ్వాసం. ఒకే రాతిపై శ్రీ సీతారామ లక్ష్మణుల విగ్రహాలు చెక్కబడినందున ఈ ప్రాంతాన్ని "ఏకశిలా నగరం" అని కూడా పిలుస్తారు.ఆలయంలోని శాసనాల ప్రకారం ఈ దేవాలయ నిర్మాణం 14వ శతాబ్దంలో ప్రారంభమై 17వ శతాబ్దానికి పూర్తయింది. 1356లో బుక్కరాయలు ప్రారంభించిన ఈ నిర్మాణాన్ని అనంతరం విజయనగర రాజులు, మట్లి రాజులు అభివృద్ధి చేశారు. అంతరాలయం, రంగమండపం, మహా ప్రాంగణం, గోపురాలు వంటి నిర్మాణాలు ఈ కాలంలో నిర్మితమయ్యాయి.

# టెండర్‌పై తుది నిర్ణయం ప్రభుత్వానిదే: హైకోర్టు

హైదరాబాద్ గోదావరి పుష్కరాల కోసం వేములవాడను కలుపుతూ రూ.50 కోట్ల విలువైన రోడ్ల విస్తరణ పనులకు సంబంధించిన టెండర్‌పై తుది నిర్ణయం ప్రభుత్వానిదేనని హైకోర్టు స్పష్టం చేసింది. పక్షపాతం, దురుద్దేశం,విధానపరమైన అక్రమాలు ఉంటే తప్ప జోక్యం చేసుకోలేమని తెలిపింది. గతంలో ఇచ్చిన టెండర్ నోటిఫికేషన్ రద్దుచేసి కొత్త నోటిఫికేషన్ జారీచేసే అధికారం టెండరింగ్ అథారిటీకి ఉంటుందని పేర్కొంది. శ్రీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ దాఖలు చేసిన అప్పీలును హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్,జస్టిస్ జీఎం మొహియుద్దీన్ ధర్మాసనం కొట్టివేసింది.

# వినాయక విగ్రహాన్ని ధ్వంసం చేసిన గుర్తు తెలియని దుండగులు

పల్నాడు నకరికల్లు మండలం రూపెనగుంట్ల గ్రామంలో సోమవారం గుర్తు తెలియని దుండగులు వినాయక స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. విగ్రహాన్ని పీకలించి, గుడి సమీపంలో పారవేసినట్లు స్థానికులు తెలిపారు. భక్తిశ్రద్ధలతో పూజించే స్వామివారి విగ్రహాన్ని అవమానించడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించారు.

# హైదరాబాద్ హైవేపై వేగంగా వచ్చిన కారు ఢీకొని ఇద్దరు గాయాలు

నల్గోండ హైదరాబాద్ హైవేపై వేగంగా వచ్చిన కారు ఢీకొని ఇద్దరికి గాయాలు అయ్యాయి. నల్గొండ?హైదరాబాద్ హైవేపై ఉన్న అన్లిమిటెడ్ షాపింగ్ మాల్ సమీపంలో వేగంగా వచ్చిన కారు రోడ్డు ఊడుస్తున్న మున్సిపల్ శానిటేషన్ కార్మికులను ఢీకొట్టింది. ఈ ఘటన సీసీటీవీలో నమోదైంది.ఈ ప్రమాదంలో ఒక మహిళా శానిటేషన్ కార్మికురాలి రెండు కాళ్లు విరిగినట్లు సమాచారం. అదే సమయంలో స్కూటర్పై వెళ్తున్న యువకుడిని కూడా కారు ఢీకొట్టడంతో అతనికి తీవ్ర తల గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారును నడిపిన డ్రైవర్ను పోలీసులు అదుపులోకి తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## గండిపేటలో బీఆర్ఎస్ ఒక్కరోజు వర్క్ షాపు

రంగారెడ్డి గండిపేటలోని గోల్కొండ రిసార్ట్లో నేడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఒకరోజు వర్క్ షాపు నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్ రావు హాజరు అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేసారు. సభలో లేవనెత్తాల్సిన ప్రజా సమస్యలు, నియమనిబంధనలు (రూల్ బుక్), రాజ్యాంగ అంశాలపై అవగాహన కల్పించారు. వర్క్ షాపును కేటీఆర్ ప్రారంభించగా హరీష్ రావు ముగింపు సమావేశంలో కీలక సూచనలు చేసారు.

# ఆ క్వారీ నాది కాదు

# బీఆర్ఎస్ వి చిల్లర ఆరోపణలు

# మంత్రి పొంగులేటి




హైదరాబాద్ బిఆర్ఎస్ నేతల విమర్శల పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీరియస్ అయ్యారు. ఓఆర్ఆర్ పక్కన సంబంధం లేని క్రషర్ నాదని పిచ్చి కుక్కలు చాలా మొరుగుతున్నాయి. నాపై మొరిగే కుక్కను ఏ గొలుసుతో కట్టేయాలో నాకు తెలుసని అన్నారు. ఆ క్వారీ నాదని చిల్లర ఆరోపణలు చేస్తున్నారు. నాకు క్రషర్ నడిపే ఓపిక లేదు..అది నా క్రషర్ కాదు. బిఆర్ఎస్ నేతలు చెబుతున్నది తిరుమల క్రషర్. వేస్ట్ క్రష్ చేసి సప్లై చేసే లైసెన్స్ వారికి ఉంది. ఆ క్రషర్ కంపెనీ మా కంటైనర్ తీసుకువెళ్ళింది. దాని పై ఉన్న పేరును తొలగించినట్లు ఉన్నారు. దానిని పట్టుకుని పిచ్చి వాగుడు వాగుతున్నారు. వెలుగు పట్లలో 410 మంది నిజమైన వారు ఉన్నారు.. 330మంది బోగస్ అని తేలింది. 410 మందికి త్వరలోనే స్థలాలు ఇండ్లు ఇస్తాం. నా పై పిచ్చి మాటలు మాట్లాడుతున్న వారికి అసెంబ్లీలో గట్టిగా సమాధానం చెబుతానని అన్నారు...

# 99 రోజుల కార్యాచరణ సమావేశం

# పాల్గొన్న మంత్రి పొన్నం

కరీంనగర్ హుజురాబాద్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరు అయ్యారు. హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ రోంటాల సుహాసిని, వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కౌన్సిలర్ ల పదవి బాధ్యతల స్వీకరణ సందర్భంగా వారికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళు లు అర్పించి అంబేద్కర్ చౌరస్తా నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం, ,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, , ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.






# రూ లక్ష లంచం అడిగిన ఎస్సై

# స్క్రీన్ షాట్లు వైరల్

మహబూబాబాద్ ఇసుక ర్యాంప్ డీల్ వ్యవహారంలో రూ. లక్ష లంచం డిమాండ్ చేసిన ఎస్సై ప్రవీణ్ అడ్డంగా దొరికిపోయాడు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలో ఇసుక ర్యాంప్ డీల్ వ్యవహారంలో తలదూర్చి రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసాడు. దీనికి సంబంధించి రూ.20 వేలు ఫోన్ పే చేసి, రూ.80 వేలు మూడు రోజులో ఇస్తామన్న స్క్రీన్ షాట్లు వైరల్ అయ్యాయి. ఈ విషయంపై కొన్ని విషయాలు తెలిపేందుకు మీడియా ముందుకు వెళ్లిన ఆంగోత్ బాలకృష్ణ దంపతులను పోలీసులు అరెస్ట్ చేసారు. వాస్తవాలు చెప్పడం నేరమా? అంటూ బాలకృష్ణ దంపతులను వెంటనే విడుదల చేయాలని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.

# కవిత అరెస్టు?





ఖమ్మం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు మంగళవారం ఉదయం అరెస్ట్ చేసారు.జ ఖమ్మం అంబేద్కర్ భవన్ లో వెలుగుమట్ల బాధితులకు మద్దతుగా సోమవారం రాత్రి డీఎస్పీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ తో కలిసి ఆమె నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. దాంతో పోలీసులు మంగళవారం ఉదయం కవిత, విశారదన్ తో పాటు నిరాహార దీక్ష చేపట్టిన వారిని అరెస్ట్ చేసారు. కవితతో పాటు దీక్ష చేస్తున్న వారిని హైదరాబాద్ రోడ్డులో తరలించారు.

## చిన్నవారిగూడెం చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

జంగారెడ్డిగూడెం చిన్నవారిగూడెం:ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం చిన్నవారిగూడెం గ్రామంలో ఉన్న చెరువులో సోమవారం రాత్రి అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతుండటంతో గ్రామస్తులు, రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువులో ఏఅః 205 / 210 ఎక్స్కవేటర్ సహాయంతో మట్టి తవ్వి లారీల ద్వారా తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు.మా ఊరి చెరువు నుంచి మట్టిని ఎందుకు తీసుకెళ్తున్నారు, దీనికి ఎవరు అనుమతి ఇచ్చారు అని గ్రామస్తులు నిలదీయగా మట్టి తరలిస్తున్న వారు రకరకాల అధికారుల పేర్లు, నాయకుల పేర్లు చెబుతూ ఇష్టానుసారంగా మట్టి తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు.ఈ అక్రమ మట్టి తవ్వకాల వెనుక జంగారెడ్డిగూడెం జనసేన నాయకుడు అయ్యప్ప ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్నప్పుడు టిప్పర్ లారీతో గుద్దిచ్చి చంపేస్తానని బెదిరించిన ఘటనలు ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.రెండు గంటలసేపు లారీలను అడ్డుకున్న గ్రామస్తులుఅక్రమంగా మట్టి తరలిస్తున్న లారీలను గ్రామస్తులు బళ్లారి వద్ద రెండు గంటలపాటు అడ్డుకున్నారు. మా గ్రామ సంపదను ఇతరులు తీసుకెళ్తుంటే మేము చూస్తూ ఊరుకోమని గ్రామస్తులు స్పష్టం చేశారు. గ్రామస్తులు, రైతులు కలిసి లారీలను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు.

### గ్రామస్తులతో వాగ్వాదం

? విలేకరులపై దాడికి ప్రయత్నంలారీలు అడ్డుకున్న సమయంలో జనసేన నాయకుడు అయ్యప్ప అక్కడికి చేరుకొని గ్రామస్తులతో కొంతసేపు వాగ్వాదం జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా మాకు ఎమ్మార్వో పర్మిషన్ ఇచ్చారు, మీరు ఏం చేస్తారు అంటూ గ్రామస్తులతో వాగ్వాదానికి దిగినట్లు తెలిపారు.అదే సమయంలో అక్కడ జరిగిన ఘటనలను వీడియోలు తీస్తున్న విలేకరులపై కూడా దాడికి ప్రయత్నిస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు.

పోలీసులకు సమాచారం

? లారీలను స్టేషన్‌కు తరలింపుగ్రామస్తులు జంగారెడ్డిగూడెం పోలీసులకు, విలేకరులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం పోలీసులు అక్కడ ఉన్న 8 లారీలను స్టేషన్‌కు తరలించారు.

## ఎస్సారెస్పీ నీటికోసం రైతుల రాస్తారోకో

సూర్యాపేట నాగారం మండల కేంద్రంలోని సూర్యాపేట,,,జనగామ ప్రధాన రహదారిపై ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలంటూ రైతులు రాస్తారోకో నిర్వహించారు. వరి పంట పొట్ట దశకు చేరుకుని నీరు లేక చేనులు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో కారణంగా కొంతసేపు రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి



హైదరాబాద్: తాజాగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన శ్రీ వేం నరేందర్ రెడ్డి మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ం పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఆయనకు ఉన్న అనుభవం, నిబద్ధత మరియు అంకితభావం తెలంగాణ గళాన్ని దేశ రాజధానిలో బలంగా వినిపించడానికి ఎంతో దోహదపడతాయని మంత్రి ఆకాంక్షించారు.రాజ్యసభలో ఆయన పార్లమెంటరీ ప్రస్థానం విజయవంతంగా సాగుతూ, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## రైతులను నిలువునా మోసం చేసిన ప్రభుత్వం వైఎస్ షర్మిలా రెడ్డి

కోనసీమ రాష్ట్రంలో, దేశంలో రైతుల పరిస్థితి అగమ్య గోచరం గా వుంది. పార్లమెంట్ లో ఇచ్చిన రిపోర్ట్ ఇందుకు నిదర్శనం. మన దేశ రైతుల అప్పులు 30 లక్షల కోట్లు. మన రాష్ట్ర రైతుల అప్పులు 3.75 లక్షల కోట్లు . అప్పుల్లో దేశంలోనే రాష్ట్రం రెండో స్థానంలో వుందని ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు.

దేశ రైతుల అప్పుల్లో మన రాష్ట్ర రైతుల అప్పులు 10 శాతం

రాష్ట్రంలో ప్రతి రైతుకు సగటున 2 నుంచి 7 న్నర లక్షల అప్పు ఉన్నట్లు, రాష్ట్ర రైతాంగం మొత్తం అప్పుల్లో మునిగిపోయింది. రైతులను అప్పుల్లో ముంచడమా చంద్రబాబు గారి వ్యవసాయం లాభసాటి ? ఇదేనా రైతు సంక్షేమ ప్రభుత్వం ? కేంద్రంతో సంబంధం లేకుండా 20 వేలు ఇస్తామని మోసం చేశారు. రైతులకు సుఖీభవ కింద ఇస్తున్నది 14 వేలే . రాష్ట్రంలో 93 లక్షల మంది రైతులంటే, మీరిచ్చింది కేవలం 47 లక్షల మందికే. కౌలు రైతులకు రాష్ట్రంలో దిక్కులేదని అన్నారు.

రైతు పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర లేదు. రాష్ట్రంలో ఏ పంటకు కనీస మద్దతు ధర అందలేదు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో మోసమే. ముష్టి 500 కోట్లు బడ్జెట్ లో పెట్టి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో కనీసం రైతులకు యూరియా సైతం ఇవ్వలేదని అన్నారు.

## పరాకామణిలో బంగారం దొంగతనంపై సాక్షి కథనం పూర్తిగా అసత్యం

తిరుమల, 2026 మార్చి 10 తిరుమల శ్రీవారి ఆలయంలోని పరాకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగిందని ఈరోజు సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనం పూర్తిగా అసత్యం. వాస్తవాలను వక్రీకరించి రాసిన ఈ కథనాన్ని టీటీడీ తీవ్రంగా ఖండిస్తోంది.వాస్తవానికి, 2025 జనవరి 11న పరాకామణిలో విధులు నిర్వహిస్తున్న ఏబీరిపోస్ సంస్థకు చెందిన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పెంచలయ్య అనే వ్యక్తి 100 గ్రాముల బంగారు బిస్కెట్‌ను అపహరించేందుకు ప్రయత్నించినప్పుడు టీటీడీ విజిలెన్స్ మరియు సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా స్పందించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ వ్యక్తి ఆ బంగారు బిస్కెట్‌ను ఖాళీగా ఉన్న స్టీల్ హుండీ ట్రాలీలోని పైపు రంధ్రంలో దాచిపెట్టినట్లు సాధారణ భద్రతా తనిఖీలలో గుర్తించారు. ఈ ఘటన సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా నమోదైంది. దాని ఆధారాలు కూడా కోర్టుకు సమర్పించబడ్డాయి.ఈ ఘటనపై టీటీడీ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు తిరుమల 1 టౌన్ పోలీస్ స్టేషన్ వారు అతీ.ఔనీ.02/2025, ఃఔా సెక్షన్ 316(5) కింద నాన్-బెయిలబుల్ కేసు నమోదు చేసి నిందితుడిని వెంటనే అరెస్ట్ చేసి 2025 జనవరి 13న నిందితుడిని కోర్టుకు హాజరు పరచగా న్యాయస్థానం అతన్ని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. నిందితుడు సుమారు 30 రోజులు జ్యుడిషియల్ కస్టడీలో ఉండడం జరిగింది.పోలీసు వారి సమాచారం ప్రకారం సీసీటీవీ ఫుటేజీ సహా అన్ని డిజిటల్ ఆధారాలను 65(ః) ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్రకారం ధృవీకరించి కోర్టుకు సమర్పించడం జరిగింది.పోలీసుల దర్యాప్తులో భాగంగా నిందితుడి ఇంటి వద్ద మరియు ఇతర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించగా ఘటన స్థలంలో 100 గ్రాముల బంగారు బిస్కెట్, ఇంటి సోదాల్లో 555.5 గ్రాముల బంగారు ఆభరణాలు, 157 గ్రాముల వెండి వస్తువులు, పోలీసు కస్టడీలో అదనంగా 76 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

అదనంగా ప్రముఖ జ్యువెలరీ దుకాణాల్లో బంగారం మార్పిడి చేసిన ఇన్వాయిస్ రసీదులు కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.దర్యాప్తులో భాగంగా 12 మంది సాక్షులను విచారించి, నిందితుడి ఆర్థిక లావాదేవీలు, బ్యాంకుల్లో బంగారం ముట్టజెప్పిన వివరాలు, ఆస్తులు, బినామీ లావాదేవీలు తదితర అంశాలను కూడా పరిశీలించారు. ఈ ఘటనపై అన్ని ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయబడింది. ప్రస్తుతం ఈ కేసు అఅ ఔనీ.309/2025గా న్యాయస్థానంలో విచారణలో ఉంది. తదుపరి విచారణ 2026 ఏప్రిల్ 13న జరగనుంది.చోరీ మరియు అరెస్టుకు సంబంధించిన సదరు విషయాలను అన్ని ప్రసార మాధ్యమాల్లో (ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషియల్ మీడియాలో) నూ కవర్ చేయబడింది.ఈ సంఘటనలో టీటీడీ విజిలెన్స్ మరియు భద్రతా సిబ్బంది అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడిని వెంటనే పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అయినప్పటికీ ఈ సంఘటనను వక్రీకరించి పరాకామణిలో భారీ స్థాయిలో బంగారం దొంగతనం జరిగినట్లు, కోట్ల విలువైన బంగారం మాయమైందన్నట్లు ప్రచారం చేయడం పూర్తిగా నిరాధారం. శ్రీవారి ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా భక్తుల్లో అనవసర అపోహలు కలిగించే విధంగా నిరాధార కథనాలు ప్రచురించడం భావ్యం కాదు.పరాకామణి ప్రక్రియలో బహుళస్థాయి భద్రతా వ్యవస్థ, కఠిన నియంత్రణ విధానాలు, సీసీటీవీ పర్యవేక్షణ అమలులో ఉన్నాయని టీటీడీ స్పష్టం చేస్తోంది. కాబట్టి భక్తులు అసత్య ప్రచారాలను నమ్మవద్దని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## ఏపీలో పెట్టుబడులకు మంచి వాతావరణం ముంబయి పర్యటనలో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



ముంబాయి మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం నాడు 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, నూతన పర్యాటక పాలసీ 2024-29 ద్వారా ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పిస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.

ఏపీలో అమ్యూజ్ మెంట్, థీమ్, వాటర్ పార్క్ లు, అడ్వెంచర్ జోన్ల ఏర్పాటుకు ఇన్వెస్టర్లను మంత్రి దుర్గేష్ ఆహ్వానించారు.

మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కులు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్,అడ్వెంచర్ జోన్ల ఏర్పాటుకు ఏపీలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంది. ఏపీలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణం ఉందని తెలిపారు.

విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, పెరుగుతున్న పట్టణీకరణ ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా మార్చాయి. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దార్శనికతతో మేము 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ని రూపొందించాం. హోటళ్లు, థీమ్ పార్కులు, రిసార్టుల కోసం భూ కేటాయింపు ప్రక్రియను సరళతరం చేస్తూ దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని తెచ్చామని అన్నారు.

### కొత్త గవర్నర్ కు ఘన స్వాగతం

హైదరాబాద్ రాష్ట్ర నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్న స్వాగతం పలికారు. అయనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు అయనకు స్వాగతం పలికారు.

### వడదెబ్బతో మరణిస్తే 4 లక్షల పరిహారం

హైదరాబాద్ వడదెబ్బతో మరణించిన వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 4 లక్షల ఎక్స్రేషియా ప్రకటించింది. హీట్వేవ్, సన్ స్ట్రోక్లను వడదెబ్బను స్టేట్ స్పెసిఫిక్ డిజాస్టర్గా పేర్కొంది. ఎవరైనా వ్యక్తులు వడదెబ్బకు చనిపోయారని అనుమానం వస్తే తప్పనిసరిగా పోస్ట్ మార్టం చేయించాలి. మరణ ధ్రువీకరణ పత్రం, పోస్ట్ మార్టం రిపోర్టుతో దరఖాస్తు చేస్తే అధికారులు పరిశీలిస్తారు. తరువాత నష్ట పరిహారంను చెల్లిస్తారు.

### మునిసిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిగాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టాయి. డిప్యూటీ సిటీ ప్లానింగ్ కార్యాలయంలో సిబంధిని విచారించారు. నగదు, పలు ఫైల్స్ ను స్వాధీనం చేసుకున్నారు.

## అలిపిరి తనిఖీ కేంద్రం లో భారీగా నగదు స్వాధీనం

తిరుమల అలిపిరి తనిఖీ కేంద్రం లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. భారీ నగదుతో తిరుమలకు వెళ్తున్న వ్యక్తిని టీటీడీ విజిలెన్స్ విచారిస్తున్నారు. 65 లక్షల నగదు తీసుకొచ్చినట్లు సమాచారం. తిరుమలలో కాయిన్స్ కోసం ఈ నగదును తీసుకెళ్తున్నట్లు నిర్ధారించారు. అధిక మొత్తం కావడంతో టీటీడీ విజిలెన్స్ విచారించారు. నగదు తెచ్చిన వ్యక్తిని, నగదును అలిపిరి పోలీసులకు అప్పగించారు. రెగ్యులర్ గా 5 నుంచి 10 లక్షల రూపాయల నగదుతో కాయిన్స్ మార్పు చేసుకుంటూ వచ్చేవాడని తెలుస్తోంది.

# వంట సామాగ్రి తీసుకునే అవకాశం కూడా ఇళ్లను కూల్చేశారు

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ బాధితులు మీడియాతో మాట్లాడారు. నవోదయ కాలని వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితురాలు సలోని మాట్లాడుతూ పది సంవత్సరాల నుంచి ఉంటున్నాం. కనీస సౌకర్యాలు లేవు.. ప్రాచీన యుగంలో బతుకుతున్నట్లు అనిపించేది. మా ఇల్లే మా సర్వస్వం అనుకోని బతికాం.. ఒక్క క్షణంలో జెసిపిలు వచ్చి మా బతుకులు ఛిద్రం చేశాయని ఆరోపించారు. అక్కడ లక్షాధికారులు ఉన్నారని ఆరోపణ చేస్తున్నారు.. పదేళ్లు కనీసం సౌకర్యాలు లేకుండా లక్షాధికారులు అక్కడ ఉంటారా. రాజ్యాంగపరమైన రక్షణలు ప్రతి ఒక్కరికి ఉంటాయి. చట్టం ప్రకారం నడుచుకోవాలి. వెయ్యి కుటుంబాల వరకు ఇక్కట్లు పడుతున్నారు. సుప్రీంకోర్టు కూడా మాకు అనుకూలంగా స్టేటస్ కో జారీ చేసింది. కూలీ చేసే బతికే మా మీద నాలుగు వేల మంది పోలీసులు వచ్చి దౌర్జన్యం చేశారు. కుటుంబానికి పదిమంది చొప్పున పోలీసులు వచ్చి దౌర్జన్యం చేశారు. మేం మీకు గౌరవం ఇచ్చాం.. మేం తిరగబడడానికి ఒక్క క్షణం చాలు. అన్నింటికీ తెగించి పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నమని అన్నారు.

తెలంగాణ గడ్డ పోరాటాల అడ్డ. ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రుల గురించి మాట్లాడటం సిగ్గుచేటు. ఊసరవెల్లి రంగులు మార్చినట్లు పార్టీ కండువాలు మార్చారు. మంత్రులు కనీసం పరామర్శించడానికి కూడా రాలేదు. కలెక్టర్ ను వెంటనే సస్పెండ్ చేయాలి. కలెక్టర్ నాలుగడుగులు వేస్తే మా కాలనీ వస్తుంది.. కాని ఇప్పటికీ మొహం చూపించలేదు. మా భూములను మాకు ఇవ్వాలి.. నష్టపరిహారనీ ఇవ్వాలని అన్నారు.

అక్తర్ ఉన్నీస బేగం మాట్లాడుతూ కరెంటు, నీళ్లు ఇవ్వాలని కోర్ట్ ఆర్డర్స్ ఉన్నా కనీసం పట్టించుకోవడం లేదు. భూదాన్ భూములు పేదలకు చెందిన భూములు. అక్కడ ఉన్నది పేదల.. కోటీశ్వరుల.. అన్నది ఎంక్వయిరీ చేస్తే తెలిసేది కదా.. అంబేద్కర్ భవన్లో కల్పించిన పునరావాసము కూడా సరిగ్గా లేదు. కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. రెవెన్యూ, మున్సిపాలిటీ, కలెక్టర్ కోర్ట్ ఆర్డర్లను తుంగలో తొక్కారు. భూదాన్ భూములు ఎక్కడున్నాయో చూపించాలి. 250 కోట్ల విలువచేసే 31 ఎకరాలు కాజేసే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తం సుమారు 60 ఎకరాల భూదాన్ భూముల్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు. నాలుగేళ్ల క్రితం కలెక్టరేట్ నిర్మించారు.. మేం పదేళ్ల నుంచి అక్కడ ఉంటున్నాం. కలెక్టరేట్ వచ్చిన తర్వాత అక్కడ భూమి విలువ పెరగడంతో మమ్మల్ని గెంటేశారు. మా పేదలకు ఇచ్చిన భూదాన్ భూములు ఎక్కడున్నాయో తేల్చాలని అన్నారు.

మరో బాధితురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ 2019లో అక్కడికి వెళ్ళాం.. గుట్టలను, రాళ్ల రప్పలను తొలగించి చిన్న ఇల్లు నిర్మించుకున్నాం. మా ఇంటిని నిర్ధాక్షణ్యంగా కూల్చి వేశారు. మేము పేదవారము కాదని అంటున్నారు.. వచ్చే సర్వే చేసుకోవచ్చు. ఆ పిల్లలు చదువులు ఆగమయ్యాయి.. తినడానికి తిండి కూడా లేదు. అది భూదాన్ ల్యాండ్.. అది పేదల హక్కు. మాలాంటి పేదల కోసమే ఆనాడు ఆచార్య వినోబాభావే భూదాన ఉద్యమం చేశారని అన్నారు.

చింత అపర్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి అక్కడే ఉంటున్నాం. కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నాం. పొట్ట చేత పట్టుకొని ఖమ్మం వచ్చి బతికిడుస్తున్నాం. భూధన్ భూములను చూపించి గ్రామీణ పేదల సంఘం మాకు అండగా నిలిచింది. అక్కడ ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని సూచించింది. రాత్రికి రాత్రి వచ్చి మాకు నిలువ నీడ లేకుండా చేశారు. ప్రతి సోమవారం కలెక్టరేట్ కి వెళ్లి మాకు సౌకర్యాలు కల్పించాలని అర్జీలు ఇచ్చేవాళ్లం. డెంగీ వచ్చి మా పిల్లలు చనిపోతున్నారని కలెక్టర్ కు మొర పెట్టుకున్నాం.. అయినా పట్టించుకోలేదు ముగ్గురు మంత్రుల కన్ను మాలాంటి పేదల గూడు మీద పడింది. మేం ఓట్లు వేస్తే గెలిచిన వాళ్లు మా ఇళ్ళను కూల్చేశారు. కనీసం ఇంట్లోని వస్తువులు తీసుకునే అవకాశం కూడా ఇవ్వలేదు. వంట సామాగ్రి తీసుకునే అవకాశం కూడా ఇళ్లను కూల్చేశారు వేరేచోట ఇంటి స్థలాలను ఇస్తామని మంత్రులు చెబుతున్నారు.. వేరే చోటికి వెళ్తే మా జీవనాధారం. దెబ్బతింటుంది. మా ఇళ్లను కూల్చి వేసిన చోటే మాకు ఇల్లను నిర్మించి ఇవ్వాలని అన్నారు.

# రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన కేంద్ర నిధులు సాధించాలి: మంత్రి సీతక్క



హైదరాబాద్ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం, గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధుల పాత్రను బలపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, శాఖకు చెందిన అన్ని విభాగాల హెచ్ఓడీలు పాల్గొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ వినియోగం, వచ్చే ఏడాది బడ్జెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. విభాగాల వారీగా అధికారులు బడ్జెట్ ప్రతిపాదనలు మంత్రికి సమర్పించగా, వాటిలో పలు మార్పులు చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో తెచ్చుకోవాలని అధికారులను ఆదేశించారు. ఒక్క రూపాయి కూడా లాప్స్ కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్ణయాల కారణంగా కేంద్ర నిధులు చాలా వరకు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన వాటాను తప్పకుండా సాధించాలని అన్నారు.

# సీఆర్డీయే ఆధారిటీ సమావేశం పాల్గొన్న సీఎం చంద్రబాబు

అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ 59వ సమావేశం జరిగింది. ఈ భేటికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్, పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏడీసీఎల్ విభాగాలకు చెందిన అధికారులు హాజరయ్యారు

వివిధ సంస్థలకు భూ కేటాయింపులు, జీవోఎంల నిర్ణయాలు, సచివాలయం, హెచ్వోడీ భవనాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై చర్చ జరిగింది. ఈపీసీ పద్ధతిన తెలుగు కల్చరల్ సెంటర్ ఏర్పాటుపై సమీక్ష జరిగింది. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణంపై కుడా చర్చ జరిగింది.

# కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత అందోళనలో హోటల్స్ యాజమాన్యాలు




హైదరాబాద్ నగరంలో హోటల్ అసోసియేషన్ అత్యవసర సమావేశమయింది. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరతతో హోటళ్లపై ప్రభావం పడనున్న నేపథ్యంలో భవిష్యత్ ప్రణాళిక గురించి చర్చించేందుకు హోటల్స్ యాజమాన్యాలు సమావేశమయ్యారు. ఇప్పటికే బెంగుళూరులో హోటల్స్ యాజమాన్యాలు సమ్మెబాట పట్టగా, కేంద్రానికి చెన్నై హోటల్స్ అసోసియేషన్ లేఖ రాసింది. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి తెలంగాణతో పాటు ఇక హైదరాబాద్ లో కూడ రెస్టారెంట్,టిఫిన్ సెంటర్లు బంద్ అవ్వనున్నాయని సమాచారం. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ సరఫరా ను కేంద్రం తగ్గించింది. ముంబయ్,బెంగుళూరు లో ఇప్పటికే కమర్షియల్(హోటల్స్,రెస్టారెంట్స్,టిఫిన్ సెంటర్స్,ఫ్యాక్టరీస్) బిజినెస్ 20% కే పరిమితమయింది. హైదరాబాద్ లో కమర్షియల్ గ్యాస్ కొరత. రోజుకు 5సీలిండర్లు వాడే హోటల్స్ కి ఒక సీలిండర్ డీలర్లు సరఫరా చేస్తున్నారు. కమర్షియల్ గ్యాస్ సప్లయ్ ఆగడంతో బిజినెస్ పై ప్రభావం చూపనున్నాయి. హోటల్స్,టిఫిన్ సెంటర్స్,కరి పాయింట్స్,స్ట్రీట్ ఫుడ్స్ తో పాటు మాన్యుని ఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీలుకుడా ప్రభావితం అవనున్నాయి. అయితే హాస్పిటల్స్, విద్యార్థుల హాస్టల్స్ తో పాటు ముఖ్యమైన వాటికి యధావిధిగా సరఫరా వుంటుంది.

# పాఠశాలల అభివృద్ధికి అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

## మంత్రి లోకేష్ ను కలిసిన ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ బచ్చు కృష్ణ కుమార్ దంపతులు

## నెల్లూరు జిల్లా బోగోలు మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.5 కోట్లు సాయం ప్రకటన

ఉండవల్లి: పేదల సాధికారతకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పీ-4 కార్యక్రమానికి నెల్లూరు జిల్లా బోగోలుకు చెందిన అమరా ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత అందించనుంది. ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిసిన ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ బచ్చు కృష్ణ కుమార్ దంపతులు.. బోగోలు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో విద్య మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.5 కోట్ల సాయం ప్రకటించారు. త్వరలో చేపట్టనున్న ఆయా అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రావాలని మంత్రిని ఆహ్వానించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా మన బడి-మన భవిష్యత్ కింద బోగోలు మండలంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను మెరుగుపర్చనున్నారు. మన బడి- మన భవిష్యత్తు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రవాస భారతీయులు, పూర్వవిద్యార్థులను భాగస్వామ్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. దాతల పేర్లు కూడా ఆయా పాఠశాలలకు పెట్టుకునే అవకాశం కల్పించనుంది. త్వరలోనే మన బడి - మన భవిష్యత్తు వెబ్ సైట్ ను ప్రారంభించనుంది. మరోవైపు బోగోలు మండలం కొవ్వూరుపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి రూ.5 కోట్లు, కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం అభివృద్ధికి రూ.5 కోట్ల సాయాన్ని అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ అందించనుంది.



# కరీంనగర్ జిల్లాలో విషాదం? భర్త మృతి తట్టుకోలేక భార్య ఆత్మహత్య

కరీంనగర్ జిల్లాలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. అనారోగ్యంతో భర్త మరణించడంతో తట్టుకోలేకపోయిన భార్య పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకుంది. సోమవారం (మార్చి 9) జరిగిన ఈ ఘటన జిల్లాలోని వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మామిడాలపల్లి గ్రామానికి చెందిన శంకరయ్య, పద్మ భార్యాభర్తలు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శంకరయ్య ఇటీవల మృతి చెందాడు. భర్త మరణాన్ని జీర్ణించుకోలేకపోయిన భార్య పద్మ తీవ్ర మనస్తాపానికి గురై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. భర్త మృతి తట్టుకోలేకనే పద్మ ఆత్మహత్య చేసుకుందా? లేక వేరే కారణాలేమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యోగాల పేరిట లక్షలు వసూలుచేసిన వారిని తక్షణ చర్యలు తీసుకోవాలి

## ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ.

## గౌరవ అధ్యక్షులు: జల్లి రాజబాబు డిమాండ్.




అల్లూరి నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని, అల్లూరి సీతారామరాజు జిల్లా ఆశ్రమ పాఠశాలలలో సెక్యూరిటీ అటెండర్ ఉద్యోగాలు ఇస్తామని, శ్రీ రక్ష అనే మేన్ పవర్ ఏజెన్సీ కంపెనీ పేరుతో, కొంతమంది ఆదివాసి నిరుద్యోగ యువత దగ్గర 70 వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు భారీ అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గిరిజన సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షులు జల్లి రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని అమాయక నిరుద్యోగులే లక్ష్యంగా అక్రమార్కులు రెచ్చిపోతు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో సెక్యూరిటీ గార్డుల ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ 'శ్రీ రక్ష' అనే మ్యాన్ పవర్ ఏజెన్సీ పేరుతో కొందరు వ్యక్తులు భారీ వసూళ్లకు పాల్పడుతు న్నారు. వివరాల్లోకి వెళితే అల్లూరి సీతారామ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశ్రమ పాఠశాలలో సెక్యూరిటీ గార్డు ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని, త్వరలో భర్తీ చేయనున్నామని చెబుతూ కొంతమంది పాడేరు చెందిన వ్యక్తులు మోసానికి పాలు పడ్డారు . నిరుద్యోగులైన గిరిజన యువతకు మాయమాటలు చెప్పడంతో, వారి మాటలు నమ్మి భూములు, ఆస్తులు, బంగారాలు, అమ్మి నగదు పోగొట్టుకొని . రోడ్డున పడ్డారని అక్రమార్కులు ఒక్కొక్కరి నుంచి రూ.70 వేల నుంచి లక్ష రూపాయలు వరకు తీసుకొన్నారు నిరుద్యోగుల ఆశలతో ఆడుకుంటున్నారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో మోసపోయిన నిరుద్యోగ యువతతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు అన్నారు.

# కేసీఆర్, కేటీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేసిన నాంపల్లి కోర్టు



హైదరాబాద్ తెలంగాణ కేసీఆర్, కేటీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేసిన నాంపల్లి కోర్టు.సకల జనుల సమ్మె సమయంలో కేసీఆర్, కేటీఆర్‌పై నమోదైన కేసును నాంపల్లి కోర్టు కొట్టివేసింది. 2011 తెలంగాణ ఉద్యమంలో భాగంగా సకల జనుల సమ్మె పిలుపునిచ్చారు. ఈ సమయంలో కేసీఆర్, కేటీఆర్, పద్మారావు, శంబీపూర్ రాజు, దాసోజు శ్రవణ్ మరికొందరిపై కేసులు నమోదయ్యాయి. ఆ కేసును కొట్టివేస్తూ నాంపల్లి కోర్టు తీర్పునిచ్చింది.

## త్రైమాసిక తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం (EVM) గోదాంను తనిఖీ చేశారు.



కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి కామారెడ్డి జిల్లా మంగళవారం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ విక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి గోదాంలో భద్రపరిచిన ఈవీఎం యంత్రాల భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు.

సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు భద్రతా నిబంధనల అమలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదాంలో ఉన్న రికార్డులను పరిశీలించి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.

ఎన్నికల సామగ్రి భద్రతపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత అధికారులు నిబంధనలను పూర్తిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, RDO MD, MRO హిమబిందు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## కొత్త డ్రైయిన్ చివర సోక్‌పిట్ ఏర్పాటు పనులకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రజాబలం ప్రతినిధి మంగళవారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లో పలు కార్యక్రమాలలో పాల్గొని పరిశీలించారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాచరెడ్డి మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రామంలో పారిశు ధ్య కార్యక్రమాలు, మురికి కాలువలు, వీధుల శు భ్రపరిచే పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలను పరిశీలించారు.



అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద కొత్త డ్రెయిన్ చివర సోక్‌పిట్ ఏర్పాటు పనులకు మార్కింగ్ కు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు.

ఈ పనికి సుమారు రూ. 92 వేల వ్యయం అంచనా వేయడం జరిగిందని,

గ్రామంలోని అయ్యావారి గుట్టం సమీపంలో ఉన్న పనికిరాని బోర్‌వెల్‌ను మూసివేయడం కూడా ఈ సందర్భంగా నిర్వహించారు.

గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

99 రోజుల ప్రణాళికలో రోజు వారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో dpo మురళీ, dlpo శ్రీనివాస్, MRO, సరళ, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరి నది పుష్కరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన బైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్.



నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:మార్చి 10, 2026– నిర్మల్:– రానున్న గోదావరి నది పుష్కరాలకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లపై బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటినుంచి పటిష్ఠ ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని వివరించారు. వివిధ శాఖల అధికారులతో వారి ఆధ్వర్యంలో చేపట్టబోయే పనుల గురించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో డిపిఓ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు , ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

పెంబి బ్లాకు ప్రగతిపై సెమినార్ వేదికగా ప్రసంగం.




నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి: మార్చి 09, 2026– నిర్మల్:– ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషితో పెంబి ప్రగతి సాధ్యమైందని వెల్లడించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా, సోమవారం జరిగిన నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ లో జిల్లా కలెక్టర్ అభిలాష పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాకు కార్యక్రమం కింద పెంబి మండలంలో చేపట్టిన ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు.

విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, తదితర మౌలిక సదుపాయాల కల్పనలో చేసిన కృషి, తద్వారా సాధించిన ప్రగతి వివరాలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెంబి అభివృద్ధిలో ఎదురైన సవాళ్లు, చేపట్టి చర్యలు సెమినార్ లో వెల్లడించారు.

ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, మహిళలు, గర్భిణుల్లో రక్తహీనత, పోషకాహార లోపాల నివారణ, రోగాల నిర్ధారణ, నివారణ, భూసార పరీక్షల నిర్వహణ, అక్షరాస్యత, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపు, మౌళిక సదుపాయాల మెరుగు, తదితర అంశాల్లో అద్భుత ప్రగతి సాధించినట్లు కలెక్టర్ వివరించారు.

స్థానిక ప్రజల భాగస్వామ్యం, అధికారుల సమష్టి కృషివల్ల పెంబి బ్లాకు ఆస్పిరేషన్ నుంచి ఇన్స్పిరేషన్ గా పయనించిందని సంతోషం వ్యక్తం చేశారు.

కాగా పెంబి బ్లాకులో చేపట్టిన కార్యక్రమాలకు గాను, నీతి అయోగ్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ కు నిర్మల్ జిల్లా ఎంపికయ్యింది. తెలంగాణ నుంచి

## ఐడిహెచ్ కాలనీలో పిల్లల పార్క్ లను అభివృద్ధి చేయాలి : అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశం కాలనీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.



హైదరాబాద్, ,మార్చి 10, 2026:ఐడిహెచ్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మంగళవారం సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని ఐడిహెచ్ డబుల్ బెడ్‌రూం కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హౌసింగ్ ఎండీ గౌతమ్ ఆయనతో కలిసి పర్యటించారు.

పాత వాంబే పథకంలో నిర్మించిన నాలుగు బ్లాకుల ఇళ్లను కమిషనర్ కలెక్టర్, హౌసింగ్ ఎండి తో కలిసి పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం గురించి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో పిల్లల సంఖ్య ఎక్కువగా పెంచాలని, కేంద్రం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాత వస్తువులను తొలగించాలని అలాగే పిల్లలకు



సమయానికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా

గాంధీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పరిశీలన చేసి రోజువారీ బయోమెడికల్ వ్యర్థాలను వేరుగా చేపట్టాలని , పాత సామగ్రిని సత్వరమే తొలగించి ఆసుపత్రి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడికల్ అధికారికి సూచించారు. కాలనీని కలియతిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నివాసముంటున్న ప్రజలకు సూచించారు.

కాలనీలో ఉన్న రెండు ఖాళీ స్థలాల్లో పిల్లల పార్కులను అభివృద్ధి చేయాలని సికింద్రాబాద్ జోనల్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి , హౌసింగ్ ఎండి గౌతమ్ తో కలసి మారేడుపల్లి అంబేద్కర్ కాలనీలో పేదల ఇళ్లను పరిశీలించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అలాగే నివాసం ఉంటున్న కుటుంబాలు అక్కడ సమస్యలను కలెక్టర్ వివరించారు. ఈ ప్రాంత అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే అవకాశాలపై పరిశీలిస్తుందని కలెక్టర్ అన్నారు .

కార్యక్రమంలో జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారు, కవాడిగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆర్. పుష్పలత, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ పాండు నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఐడీఓసీలో ప్రతి అంతస్తులోని కార్యాలయం తనిఖీ

### నిరుపయోగ వస్తువులు, పరికరాలు తొలగించాలి , ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

### రికార్డులు, ఫైళ్లు నిబంధనల ప్రకారం భద్రపరచాలి . కలెక్టర్ గరిమ అగ్రవాల్,

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి -10 (ప్రజాబలం ప్రతినిధి)ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐడిఓసి ప్రతి అంతస్తులోని కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్ గరీమ అగ్రవాల్. మంగళవారం స్వచ్ఛత .. పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించగా, హాజరై తనిఖీ చేశారు.గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ లోని నీటి పారుదల శాఖ, ఈఈ పీ ఆర్, ఆర్ అండ్ బీ, బీసీ సంక్షేమ శాఖ, డీటీ సీపీఓ, కార్మిక శాఖ, భూగర్భ శాఖ, డీఆర్ డీఓ, మైనింగ్, సీపీఓ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, ఎక్సైజ్, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పౌర సరఫరాల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా పంచాయతీ ఆఫీస్, ట్రెజరీ శాఖ, ఏవో ఆఫీస్, డీపీఆర్ఓ, సంక్షేమ శాఖ తదితర కార్యాలయాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల్లోని వివిధ గదుల్లో ఉన్న ఫర్నిచర్, ఫైల్స్, రికార్డులు, సామగ్రి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి జిల్లా శాఖ కార్యాలయం, మండలాల్లోని కార్యాలయాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయంలోని ఫైళ్లు, రిజిస్టర్లు స్టోర్ రూమ్ లా సిద్ధం చేయాలని, నిబంధనల ప్రకారం భద్రపరచాలని స్పష్టం చేశారు. అనవసరమైనవి తొలగించాలని సూచించారు. కార్యాలయం ఆవరణలోని నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న కుండీల్లో మొక్కలు పెట్టించాలని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కొర్విచెల్మ గ్రామంలో పశుసంవర్ధక,పశువైద్య శాఖ ఉచిత మెగా నివారణ కార్యక్రమం

## పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 10** : పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో జిల్లా పశుసంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమానికి జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి,పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని,గత





సంవత్సరం 100 శాతం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. పాడి పశువులు,మేకలు,గొర్రెలు, పౌల్ట్రీ పారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అవసరమైన మందులను అందిస్తుందని, జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని,పాడి రైతులు తమ పశు వులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు.రైతులు వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమను నిర్వహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,ఉత్పత్తి ఉత్పాదకత పెంపొందించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలు, ప్రణాళికలను,లైవ్ స్టాక్ పథకంలో ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తుందని తెలిపారు. గ్రామంలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించి ఆశ్రయం పొందుతున్న వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు.గ్రామపంచాయతీ కార్యాలయం,నర్సరీ లను సందర్శించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందించాలని,నర్సరీలలో మొక్కల సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.మండలంలోని ద్వారక గ్రామంలో గల షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను సందర్శించి పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు,మధ్యాహ్న భోజనం నాణ్యత,విద్యాబోధన తీరు అంశాలను పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు నాణ్యమైన విద్య బోధన చేయాలని, వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని గోదావరి నది తీరం సమీపంలో పుష్కర ఘాట్ ఏర్పాటుపై అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. వెల్గనూరు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.మండలంలోని రెబ్బెనపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థలానికి పరిశీలించి నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, విద్యాబోధన తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాన్ని పరిశీలించి పల్లె దవాఖాన ను సందర్శించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని,వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండలంలోని గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే,మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి సందర్శించి ఆలయ అభివృద్ధి, వాహనాల పార్కింగ్ అంశాలను పరిశీలించి పర్యాటక రంగ అభివృద్ధి దిశగా అవసరమైన భూములను పరిశీలించి వివరాలతో నివేదిక అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఆర్ జీ వి జిల్లా అధ్యక్షుడు గద్దం త్రిమూర్తి,గ్రామం సర్పంచ్ సరల

# 1785 రోజులుగా కొనసాగుతున్న ట్రస్ట్ సేవలు



**ప్రజాబలం ప్రతినిధి వేములవాడ ఫిబ్రవరి – 10**వేములవాడ పట్టణంలోని నిరుపేదలైన అనర్తులకు మంగళవారం రోజున మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1785 రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దాతలు వారి వివాహ మహోత్సవాల్లో భాగంగా అలాగే పుట్టినరోజుల సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారిని సంప్రదించి ప్రతిరోజు అన్నదాన కార్యక్రమంలో వారి వంతు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ట్రస్టు సభ్యుల సేవలు ఎనలేనిదని ప్రజల గుండెల్లో చెక్కుచెదరని మానవత్వం కలిగి ఉన్న వ్యక్తులని భీమేశ్వర స్వామి గుడికి వచ్చే భక్తులు, యాచకులు ప్రజలందరూ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



# విద్యుత్ ప్రైవేటీకరణను బిల్లును ఉపసంహరించుకోవాలి లేకుంటే సమ్మెలోకి వెళతాం

## విద్యుత్ జేఏసీ నాయకుల అల్టిమేట్









**ఖమ్మం ప్రతినిధి మార్చి10 (ప్రజాబలం)** ఖమ్మం లో నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఇంజనీర్ వర్కర్స్ యూనియన్ తరఫున మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యుత్ శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం తెలియజేసినారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్రజల మీద, భవిష్యత్తు మీద భారం పడే విధంగా విద్యుత్తును ప్రైవేటుపరం చేయడానికి ఈ పార్లమెంటు సమావేశాలలోనే బిల్లు ఆమోదా నికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించినది అని ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది వినతిపత్రాన్ని మేనేజ్మెంట్ కు అందజేసినది ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు దేశ భవిష్యత్తు కు భారం రైతులకు సామాన్య ప్రజలకు ఉద్యోగులకు నష్టం కలిగించే విద్యుత్ ను ప్రైవేటు వ్యక్తుల చేతులకు అప్పగించే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యోగులు కార్మికులు ఇంజనీర్లు అందరూ కలిసి ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు వారు తెలియపరిచారు దేశ భవిష్యత్తు రైతుల సామాన్య ప్రజానీకాలపై ఆర్థిక ప్రభావితం చేసే పరిస్థితి అని సబ్సిడీలు పోయి ప్రజలపై భారాలు పడతాయని తద్వారా అన్ని రకాల దరల పెరిగి, ద్రవ్యాలు బలం ఏర్పడి దేశం సంక్షేమంలోకి వెళుతుందని తెలియ పరిచినారు ఈ యొక్క కార్యక్రమంలో చైర్మన్ టి.శేషగిరిరావు కో చైర్మన్ ఎం.సత్యనారాయణ రెడ్డి కన్వీనర్ ఇంజనీర్స్ నాయకులు ఆనంద్, డిప్లమా ఇంజనీర్స్ నాయకులు నాగ మల్లేశ్వరరావు ట్రేడియన్ నాయకులు, కే నాగేశ్వరరావు ముడిక శ్రీ,ను బీసీ సంఘ నాయకులు నాగేశ్వరరావు ఓసి సంఘ నాయకులు నరేష్ కుమార్ శ్రీధర్ ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఒక వినతి పత్రాన్ని అందజేసినారు

# చెరువులను కాపాడితేనే నగరానికి భవిష్యత్తు ఉంటుందని చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోంది..సత్యం శ్రీరంగం

## ఆక్రమణలు తొలగించి, కాలుష్యం నివారించి మూసీ నదిని పునరుద్ధరించుకోవలసిన అవసరం ఉంది. లేదంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవు..



**కూకట్పల్లి (ప్రజాబలం) మార్చి 10**:హైడ్రా పునరుద్ధరించిన నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి కూకట్ పల్లి నియోజకవర్గ స్థానిక సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కూకట్పల్లి హైదరాబాద్లోని అత్యంత శక్తివంతమైన నియోజకవర్గాలలో ఒకటి విద్యార్థులు ఉద్యోగుల జనాభా ఎక్కువగా ఉన్న ప్రధాన విద్యా కేంద్రం నివాస కేంద్రంగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిందని. అదనంగా, వేలాది మంది ప్రయాణికులు కూకట్పల్లి నుండి ఐటీ కారిడార్కు, ముఖ్యంగా హైటెక్ సిటీకి ప్రతిరోజూ ప్రయాణిస్తారు, ఇది మెరుగైన పౌర మౌలిక సదుపాయాలు కనెక్టివిటీ అవసరమయ్యే ముఖ్యమైన పట్టణ జోన్గా మారుతుంది అన్నారు. కూకట్పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత నివసిస్తున్నారు.

అథ్లెటిక్స్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టులు, ఫిట్నెస్ మౌలిక సదుపాయాలతో కూడిన చక్కటి సముచిత క్రీడా సముదాయాన్నిఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తుందన్నారు. భారీ వర్షాలు వర్షాకాలంలో కూకట్పల్లి, బాలానగర్ ప్రాంతాలలోని అనేక నాలాలు పొంగిపొర్లుతాయి, ఇది సమీప నివాసితులకు తీవ్రమైన ఇబ్బందులు సృష్టిస్తుందని వరదల ప్రమాదాలను కలిగిస్తుందన్నారు.

కంచె చెత్త నివారణ వ్యవస్థలతో పాటు శాశ్వత ఆర్ సి సి రిటైనింగ్ గోడల నిర్మాణం వ్యర్థాలను డంపింగ్ చేయకుండా నిరోధించడానికి, పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి చుట్టుపక్కల ప్రాంతాలను రక్షించడానికి సహాయపడుతుంది అన్నారు. హుస్సేన్ సాగర్ కు దారితీసే దిగువ కనెక్టివిటీ వరకు నాలా డ్రైనేజీ నెట్వర్క్ను బలోపేతం చేయాలని సరిగ్గా అభివృద్ధి చేయాలని, ఇది భారీ వర్షాలు, వర్షాకాలంలో సజావుగా నీటి ప్రవాహాన్ని సమర్థవంతమైన విపత్తు నిర్వహణను నిర్ధారిస్తుంది అన్నారు. కూకట్పల్లి హైటెక్ సిటీ మధ్య ప్రయాణించే రోజువారీ ప్రయాణికులు తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని ఎదుర్కొంటున్నారు. సిగ్నల్ రహిత కారిడార్లను అభివృద్ధి చేయడం, రోడ్డు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, ప్రధాన జంక్షన్లను మెరుగుపరచడం ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థలను విస్తరించడం వలన ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది వేలాది మంది ఉద్యోగులు ప్రయాణికులకు కనెక్టివిటీ మెరుగుపడుతుంది అన్నారు. పర్యావరణ స్థిరత్వాన్నిపెంపొందించడానికి మరియు ప్రజా శ్రేయస్సును మెరుగుపరచడానికి, పట్టణ గ్రీన్ పార్కులు, ఎకో పార్కులు, వాకింగ్ ట్రాక్లు సరస్సుల చుట్టూ వినోద ప్రదేశాలు కూకట్పల్లిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను అభివృద్ధి చేయడం వలన నివాసితులకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, యువత సీనియర్ సిటిజన్లకు చాలా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ విషయంలో గతంలో ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ కేటాయించి, ఆ తర్వాత ఆ డిపార్ట్మెంట్ స్వాధీనం చేసుకున్న ఉడాసిన్ ముట్ట్కు చెందిన భూమిని స్థానిక సమాజ ప్రయోజనం కోసం ఒక పెద్ద పబ్లిక్ ఎకో పార్క్ మరియు వినోద గ్రీన్ స్పేస్ అభివృద్ధి కోసం పరిగణించాలని అన్నారు. కూకట్పల్లిలో పెద్ద సంఖ్యలో విద్యార్థుల జనాభాను పరిగణనలోకి తీసుకుని, ఆధునిక సాంకేతికతలు, ఉపాధి ఆధారిత శిక్షణ వ్యవస్థాపకతపై దృష్టి సారించే ప్రభుత్వ మద్దతుతో కూడిన నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం యువతకు సాధికారత కల్పిస్తుంది ఉద్యోగ అవకాశాలను పెంచుతుంది అన్నారు.

హైదరాబాద్ అభివృద్ధి మరియు అభివృద్ధిలో కూకట్పల్లి ఎల్లప్పుడూ ముఖ్యమైన పాత్ర పోషించింది. మీ దార్శనిక నాయకత్వంతో ఈ కార్యక్రమాలు మౌలిక సదుపాయాలను గణనీయంగా బలోపేతం చేస్తాయి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తాయి మరియు కూకట్పల్లి పరిసర ప్రాంతాల ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి అన్నారు. అదే విధంగా నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసి సీఎం రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సీనియర్ నాయకులకు, డివిజన్ అధ్యక్ష్యులకు, మహిళా అధ్యక్షురాళ్లకు, కార్యకర్తలకు, మహిళా సోదరిమనులకు పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

